సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
గురువారం, 31 జూలై 2025
అనంతపురం
శ్రీ సత్యసాయి
పేజీలు 14



## గత ప్రభుత్వం రైతులను మోసం చేసింది

### తాడిపత్రి ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డి

రూ.80 లక్షల స్వంత వ్యయంతో పూడికతీత పనులు

నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు నీటిని అందిస్తాం



**నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తాం**

తాడిపత్రి నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు నీటిని అందించి, నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా సస్యశ్యామలం చేస్తామని తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి స్పష్టం చేశారు.గత ప్రభుత్వం రైతులను నిండా ముంచిందని తీవ్ర ఆవేదనను వ్యక్తం చేశారు.

అనంతపురం, మేజర్ న్యూస్

4 లో

## అనంతలో ముగ్గురు మొనగాళ్లు..



గత కొన్ని రోజులుగా అనంతపురం నగరంలో బైక్ చోరీలకు పాల్పడుతూ పోలీసులకు, ముప్పు తిప్పలు పెడుతున్న బైక్ దొంగలు.

ప్రభుత్వ ఆసుపత్రిలో మెడికల్ కళాశాలలో

ప్రతి నెల 10 బైకుల మిస్సింగ్ తగ్గిన పోలీసుల నిఘా..

03




## మేడా వారి పంగనామాలు!?

ఒకే సామాజిక వర్గాన్ని నమ్మించి ఆర్థిక దోపిడీ



పై పైన కోటీశ్వరులు లోలోన లూటీశ్వర్లుగా

- నాడు పెట్రోల్ బంక్ ద్వారా వాహనదారుల జేబుకి చిల్లు
- నేడు అమాయకులను టార్గెట్ చేస్తూ టోకరా
- వెలుగులోకి మోసాలు తల్లడిల్లుతున్న బాధితులు
- ఇప్పటికే పలువురు కోర్టుకీ మరికొందరు పోలీసుల ఫిర్యాదుకు సన్నద్ధం
- బాధితులకు అండగా మేజర్ న్యూస్ పిలుపు

02

అదేదో సినిమాలో ఒక పాటలో దొరికిన వాడే దొంగ దొరకనంతవరకు దొరే. అన్నట్లుగా అప్పట్లో అనంత నగరంలో వారి కుటుంబం ఎంతో ఫేమస్. ఆర్థికంగా బాగా ఉన్నవారిగా, పరువు మర్యాదలతో జీవించిన కుటుంబంగా పేరుంది. అంతటి పేరు ప్రఖ్యాతలు కలిగిన ఆ కుటుంబానికి ఏమి పోయేకాలం వచ్చిందో తెలియదు గానీ.. నమ్మించి వంచించే ఆర్థిక నయా దోపిడీపరులుగా వారు అపకీర్తిని మూటగట్టుకుంటున్నారని బాధితుల వాదన. వీరి చేత బాధించబడిన బాధితుల్లో అధిక శాతం ఒకే సామాజిక వర్గానికి ( వైశ్యులు) చెందిన వారే ఉండడం విశేషం.

అనంతపురం, మేజర్ న్యూస్



## బేరక అనాధ వృద్ధ ఆశ్రమంలో అనారోగ్యంతో వృద్ధురాలు మృతి

### దహన సంస్కారాలు నిర్వహించిన ఆశ్రమ నిర్వాహకులు



**కూడేరు మేజర్ న్యూస్:** కూడేరు మండలం గొటుకూరు గ్రామపంచా యతీలో ఉన్న బేరక వృద్ధాశ్రమంలో వున్నా శాంతమ్మ అనే వృద్ధురాలు మంగళవారం అనారోగ్యంతో మృతి చెందినట్లు. ఆశ్రమ నిర్వాహకులు శ్రీరాములు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనారోగ్యంతో శాంతి అనే వృద్ధురాలు మృతి చెందినట్లు, హైదరాబాదులో ఉన్న కూతురు, అల్లుడు కు విషయం తెలియజేయగా వారు స్పందించకపోవడంతో శాంతమ్మను చేర్పించిన స్నేహితులు అంగన్వాడీ టీచర్లు వచ్చి చూసినట్లు తెలిపారు. అనంతపురం సంజీవని ట్రస్ట్ వారు దహన సంస్కారాలు నిర్వహించినట్లు తెలిపారు.

## అక్రమ ఇసుక రవాణా వాహనాలపై ఆర్డీఓ దాడులు




**శింగనమల, మేజర్ న్యూస్ :** శింగనమల మండలంలోని తరిమెల గ్రామ సమీపంలోని పెన్నానది నుండి ఏటువంటి అనుమతులు లేకుండా టిప్పర్ల ద్వారా అక్రమ ఇసుకను తరలిస్తుండగా అనంతపురం ఆర్డీఓ కేశవ నాయుడు,శింగనమల తహశీల్దార్ శేషారెడ్డి ఆధ్వర్యంలో దాడులు నిర్వహించడం జరిగింది. అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు టిప్పర్లను సీజ్ చేసి గార్లదిన్నె పోలీస్ స్టేషన్ తరలించినట్లు ఆర్డీఓ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ.. అర్ధరాత్రి పెన్నానది ప్రాంతంలో తనిఖీలు నిర్వహిస్తుండగా తరిమెల సమీపం నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనాలపై దాడులు నిర్వహించామని తెలియజేశారు.ఇసుక తరలిస్తున్న వాహనాలను సీజ్ చేసినట్లు తెలియజేశారు. అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేపడితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

## వైభవంగా శ్రీ సత్యసాయి ప్రేమ ప్రవాహిని రథోత్సవం




**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని స్థానిక శ్రీ సత్యసాయి సేవ సమితి ఆధ్వర్యంలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి అవతార శత జయంతి ఉత్సవాలలో భాగంగా ఆధ్యాత్మిక రథయాత్రలో భగవాన్ శ్రీ సత్య సాయి బాబా దివ్య అనుగ్రహ ఆశీస్సులతో విశ్వశాంతి కొరకు తలపెట్టిన "శ్రీ సత్యసాయి ప్రేమ ప్రవాహిని రథోత్సవం" కళ్యాణదుర్గం నుండి బెలుగుప్పకు రావడం జరిగింది. ఈ రథయాత్రలోని శ్రీ సత్యసాయి చిత్రపటానికి పూలతో అలంకరించిన రథమును మారెమ్మ ఆలయం నుండి మహిళలు హారతులు పట్టి, బాలికలు కోలాటాలు వేస్తూ, శ్రీ మంజునాథ స్వామి భజన మండలి సభ్యులు, సత్యసాయి సేవ సభ్యులు, భక్తి గీతాలు, సాయి నామ కీర్తనలతో ఈ పవిత్ర రథయాత్ర బెలుగుప్ప గ్రామ పురవీధులలో జిల్లా సత్యసాయి సేవా సంఘం అధ్యక్షులు రామచంద్రమూర్తి, బెలుగుప్ప సత్యసాయి సేవా సమితి మండల కన్వీనర్ బి సాయిరాం, శ్రీనివాస్ రెడ్డి, సేవా సభ్యులు ఆధ్వర్యంలో రథయాత్ర కొనసాగింది. ఈ కార్యక్రమం అనంతరం సత్య సాయి భజన మందిరంలో మహా మంగళహారతి నిర్వహించారు. వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాద వినియోగాలు, అనంతరం వాసవి కళ్యాణ మండపంలో భోజన సదుపాయం కల్పించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛభారత్ కార్మికులకు శ్రీసత్య సాయి సేవ సమితి ఆధ్వర్యంలో పదిమందికి ఉచితంగా వస్త్రాలను అందించడం జరిగింది. ఈ రథయాత్ర ఉరవకొండకు బయలుదేరి వెళ్ళింది. ఈ రథయాత్ర జిల్లా సత్యసాయి సేవా సంఘాల అధ్యక్షులు రామచంద్ర మూర్తి, బెలుగుప్ప సేవాసమితి సాయిరాం ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్య సాయి భక్తులు మంజునాథ స్వామి భజన మండల సభ్యులు, గ్రామ ప్రజలు, ఆవులన్న భక్తులు, తదితరులు పాల్గొన్నారు.




## తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** తల్లిదండ్రులను, వయోవృద్ధులను గౌరవించకుండా నిర్లక్ష్యం చేసిన వారిపై ప్రభుత్వం చట్ట పరంగా కఠిన చర్యలు తప్పవని జిల్లా రెవెన్యూ అధికారి మలోలా హెచ్చరించారు. జిల్లా కలెక్టర్, జిల్లా సీనియర్ సిటిజెన్ కమిటీ జిల్లా చైర్మన్ ఆదేశాల మేరకు, తల్లిదండ్రులు, వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం, 2007, ఆంధ్రప్రదేశ్ తల్లిదండ్రులు మరియు వయోవృద్ధుల పోషణ మరియు సంరక్షణ నియమావళి 2011 పై జిల్లా సీనియర్ సిటిజెన్ కమిటీ సభ్యులు , జిల్లా అధికారులకు ఓరియంటేషన్ కార్యక్రమం బుధవారం స్థానిక రెవెన్యూ భవన్లో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మలోల మాట్లాడుతూ "భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు తల్లిదండ్రులను, పెద్దలను గౌరవించడం, వారిని కంటికి రెప్పలా చూసుకోవడం నేర్పుతాయని, కానీ దురదృష్టవశాత్తు, మారుతున్న కాలంతో పాటు కొన్ని కుటుంబాల్లో ఈ విలువలు మరుగున పడి, వృద్ధులు నిర్లక్ష్యానికి, అగౌరవానికి గురవుతున్నారు.ఇలాంటి దుస్థితిని నివారించడానికే ఈ చట్టం రూపొందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ మెంబెర్లు తమ సందేహాలను , వృద్ధులకు కావాల్సిన కనీస అవసరాల గురించి సంబంధిత శాఖ లకు ప్రతిపాదనలు తెలిపారు. నల్లప్ప సీనియర్ అడ్వొకేట్, జిల్లా న్యాయ సేవధికార సంస్థ ఆధ్వర్యంలో "తల్లిదండ్రులు వయోవృద్ధుల పోషణ , సంరక్షణ చట్టం, 2007" పై అవగాహన కల్పించారు. రెవిన్యూ డివిజనల్ అధికారి, అనంతపురము, జిల్లా ఆరోగ్య, వైద్య అధికారి, జిల్లా కొ- ఆర్డినటర్ హాస్పిటల్ సర్వీసెస్, ప్రాజెక్టు డైరెక్టర్, డి.ఆర్.డి.ఎ, శ్రీమతి జి. అర్చన, సహాయ సంచాలకులు, విభిన్న ప్రతిభావంతులు, హిజ్రా , వయోవృద్ధుల సంక్షేమ శాఖ, అనంతపురము వారు, పోలీసు శాఖ అధికారులు, సీనియర్ సిటిజెన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మేడా వారి పంగనామాలు!?

▸▸ మొదటి పేజీ తరువాయి

ఇది అందరికీ తెలిసిన విషయమే కలవారు అడిగితే లేదనే వారు ఎవరున్నారు. అదే ఆ కుటుంబంలోని మేడ పనికి బాగా కలిసి వచ్చిందని తెలిసింది. గతంలో ఉన్న వారి పేరు ప్రతిష్టలను అడ్డంగా పెట్టుకుని అమాయకులైన అనంత నగరంలోని పలువురు ప్రముఖులను అదే సామాజిక వర్గం చెందిన వారినే మోసం చేస్తూ వస్తున్నారని సమాచారం. డబ్బు కాస్త అవసరం ఉందని, తమకు సమయానికి సర్దుబాటు కాలేదని, మీ వద్ద ఉంటే కాస్త సద్దండి అంటూ చాలామంది వద్ద రూ. కోట్లల్లోనే రూపాయిన్నర, రెండు రూపాయలు వడ్డీ ఇస్తామని పెద్ద మొత్తాలు తీసుకొని వారికి ట్రాన్సరీ నోట్లు, బాండ్లు రాసిచ్చినట్లు తెలిసింది. అయితే మొదట్లో కాస్తో కూస్తో వడ్డీ ఇచ్చినట్లుగా నటిస్తూ ప్రస్తుతం పలువురికి బోర్డు ఫిరాయించారని తెలిసింది. ఆ ప్రాంసరి నోట్లు బాండ్లు కాలం చెల్లెలా చేసి కాల్స్ ఎత్తకుండా! వారికి ఇంత మొత్తం బాకీ ఉన్నట్లుగా ప్రాంసరీ నోట్లు, బాండ్లపై సంతకాలు చేసి నూటికి రూపాయిన్నర, రెండు రూపాయలు వడ్డీ చెల్లిస్తామంటూ నమ్మబలికి లిఖితపూర్వకంగా రాసించి ప్రస్తుతం ఆ ప్రాంసరీ నోట్లు బాండ్లు కాలం చెల్లిపోయే వరకు కాసుక కూర్చొని తీరా డబ్బు ఇచ్చిన వారి ఫోన్లో ఎత్తడం లేదని మేడా కుటుంబ సభ్యులపై తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. అప్పట్లోనే పెట్రోల్ బంక్‌కు చిప్ కార్డు అమర్చి వాహనదారుల జోబికి చిల్లు దాదాపుగా ఓ ఏడాది క్రితం మేడా వారి మోసం ఒకటి వెలుగులోకి వచ్చింది. అదేదో కాదు రఘువీరా టవర్స్ పక్కన పాత డీఈఓ కార్యాలయానికి పోయే ప్రధాన రోడ్డులో ఓ పెట్రోల్ బంక్ ఉండేది. అది మేడా వాడిదే, ఆ బంకు నిర్వహణ వారి చేతుల్లోనే ఉండేది. అత్యధిక శాతం వాహనదారులు నగరం నడిబొడ్డున ఉండడంతో మేడా వారి పెట్రోల్ బంకు వద్దకే వెళ్లేవారు. అది కూడా ఎంతో నమ్మకంతో. కలవారే కదా మోసం చేయరని. అయితే ఆ కుటుంబం వారిలోని ఓ వ్యక్తిలో పుట్టిన దురాశ, ధనాశ ఆఖరికి పెట్రోల్ బంకులో చిప్ కార్డు పెట్టి మరి నూటికి 20 రూపాయలు అదనపు బొక్కడు బుక్కి మరీ అక్రమార్జనా గావిస్తున్న విషయాన్ని విజిలెన్స్, తూనికల శాఖ అధికారులు తనిఖీలు చేసి గుట్టు రట్టు చేస్తే గాని తెలియలేదు మేడావారి కుటుంబంలోనే ఓ పే'ఢీ' దొంగ ఉన్నాడని. అలా వెలుగులోకి వచ్చిన ఓ మోసం ఆ కుటుంబాన్నే మోసగాళ్లుగా తీసుకుపోయే స్థాయికి దిగజార్చిందనీ వినికిడి. ఆ సంఘటన మరువకముందే యేడాది తిరక్కనే ఆ మేడా కుటుంబానికి చెందిన ఓ వ్యక్తి మోసాలు సునామీలా ఒక్కొక్కటి వెలుగులోకి వస్తున్నాయి. మేడా మోసాలకు "మేజర్ న్యూస్" ను ఆశ్రయిస్తున్న బాధితులు తమను నమ్మించి ఆర్థికంగా మోసం చేశాడని అనంతపురంలోని పలువురు వైశ్య కులానికి చెందిన కుటుంబాలు మేడా కుటుంబంలోని ఓ వ్యక్తి మోసాలకు సంబంధించి నేటి దినపత్రిక సూర్యను ఆశ్రయిస్తున్నారు. పత్రికను సంప్రదించిన వారిలో మేడాపణీ అపార్ట్మెంట్లో పైనున్న ఓ బాధిత కుటుంబం ఒకటి. వీరు వారి నుండి మోసపోయామని గమనించి కోర్టును కూడా ఆశ్రయించారని తెలిసింది. మరొకరి పేరు రంగయ్య, ఇంకొకరి మూడు దశాబ్దాల కిందట గుంటూరు నుండి అనంతపురం కు వచ్చిన కుటుంబం ఆమేడా పని కారణంగా ఇంటి పెద్దను కోల్పోయి, రూ. కోట్లలోనే ఆయనకు అప్పిచ్చి, మరో చోటి నుండి డబ్బు తెచ్చి ఇచ్చి, ఇచ్చిన వారికి వడ్డీలు కట్టలేక ప్రస్తుతం ఈ భూమిపై బతికున్న జీవాక్షవాలుగా బతుకున్నారని తెలిసింది. ఇలా ఒకరు ఇద్దరు కాదు ఎందరో చాలా మంది ఆ మేడా కుటుంబంలోని ఓ వ్యక్తికి ధారాళంగా అప్పులు ఇచ్చి ఇప్పుడు తలడిల్లుతున్నారని తెలిసింది. ఒకానొక సందర్భంలో ఓ వ్యక్తి మేడా పణీ కూతురు ఎంబిబిఎస్ చదువుకు కూడా సహాయం చేశాడని, ఆయన్ను సైతం మోసం చేశారని తెలిసింది అయితే బాధితులను మరింత మోసం చేసేందుకు అనంతనగరంలో ఉన్న ఆ కుటుంబానికి చెందిన పలు ఆస్తులను సైతం అమ్మేస్తూ ( ఇప్పటికే అనంతనగరంలో మూడు అపార్ట్మెంట్ల అమ్మేశారని తెలిసింది) తమకు ఆస్తులు ఉన్నాయి ఇస్తామనీ నేటికీ నమ్మ పలుకుతూ ఉన్న ఆస్తులు కూడా చుట్టేస్తూ హైదరాబాదుకు మాఖమ్ మార్చాడని తెలిసింది. ఎవరైనా బాధితులు ఫోన్ చేస్తే ఫోన్ ఎత్తకపోగా నిర్లక్ష్యపు సమాధానం ఇస్తున్నాడని సమాచారం. అయితే "మేజర్ న్యూస్" బృందాన్ని ఆశ్రయిస్తున్న బాధితులకు నేటి దినపత్రిక సూర్య అండగా ఉంటుందని మరోసారి గుర్తు చేస్తున్నాము. ఈ సందర్భంగా మరో పిలుపును కూడా ఇస్తున్నాము, ఈ మేడా కుటుంబానికి చెందిన ఆ వ్యక్తికి సంబంధించిన బాధితులు ఇంకా ఎవరైనా ఉంటే వెలుగులో వచ్చి వారు చేసిన మోసాలను బహిర్గతం చేయాలని కోరుతున్నాము. మరో కథనంలో అసలు మేడా కుటుంబం ఎక్కడి నుండి అనంతపురానికి ఎప్పుడు వచ్చారు, వచ్చినప్పుడు నుండి చేసిన పనులు ఏంటి, ఈ కుటుంబం నుండి బాధించబడిన బాధితులు ఎవరు, ఎవరెవరికి ఏ ఏ రీతిలో మోసం చేశాడు అన్నది స్పష్టంగా వివరించే ప్రయత్నం చేస్తాము.

## కంప్రెసర్ ఆపరేటర్ మృతి



**గుత్తి, మేజర్ న్యూస్ :** మండలంలోని జక్కలచేరువు గ్రామ సమీపంలో ని క్రషర్ లో కంప్రెసర్ ఆపరేటర్ రఘురాం (35) బుధవారం మృతిచెందారు. ముదిగుప్పకు చెందిన రఘురాం కంప్రెసర్ ఆపరేటర్ గా పనిచేస్తు జీవనం సాగిస్తున్నారు. పరమేశ్వర క్రషర్ లో రాళ్ళను పగులగొట్టే పనిలో కంప్రెసర్ మిషన్ తో పనిచేస్తుండగా ప్రమాదం శాత్తు మిషన్ వైబ్రేషన్ తో రాళ్ళు మీద పడటంతో తొలి పగిలి అక్కడిక్కడే మృతి చెందాడు విషయం తేలు సుకున్న ఎస్ఐ సురేష్ సిబ్బందితో సంఘటన స్థలం చేరుకొని ప్రమాదాన్ని పరిశీలించి విచారించారు. పోస్టుమార్టు నిమిత్తం మృతదేహాన్ని గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్నారు.

## సేవాఘడ్‌లో ప్రత్యేక పూజలు



**గుత్తి, మేజర్ న్యూస్ :** బంజారాల ఆరాధ్య దైవం సంత్ సెవాలాల్ మహరాజ్ జగదాంబ ఆలయంలో బంజారా నాయకులు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సేవాఘడ్ వ్యవస్థాపకుడు రంజీత్ నాయక్ వర్ధంతి సందర్భం గా రంజీత్ నాయక్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాతా జగదాంబ ఆలయం సెవాలాల్ ఆలయంలో ప్రధాన అర్చకులు మారుతి ప్రసాద్, బంజారా నాయకులు ట్రస్టు ప్రెసిడెంట్ జగన్నాధ రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ రవీంద్ర నాయక్, ఉపాధ్యాక్షులు కేశవనాయక్, జనరల్ సెక్రటరీ అశ్వర్ధనాయక్, ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అదేవిధంగా ఆలయం అభివృద్ధి తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలనాయక్ తో పాటు తదితర బంజారాలు, భక్తులు పాల్గొన్నారు.







# రసాభసగా మున్సిపల్ సమావేశం

**టేబుల్ అజెండా నిధుల కేటాయింపుపై కౌన్సిలర్లు అభ్యంతరం**

**చైర్మన్ సరిలేదన్న 4వ వార్డు కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి**

**తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన మున్సిపల్ చైర్మన్ పొరాళు శిల్ప**

**సంయమనం కోల్పోయి నేమ్ బోర్డు ఫ్లోర్ పైకి విసిరిన చైర్మన్**

**నిన్ను వదిలే ప్రశక్తే లేదు, నీవు బయటకు ఎలా పోతావంటూ కోపోద్రేకం**

**పోలీసుల రంగప్రవేశం తో సద్దుమణిగిన కౌన్సిల్ గొడవ**

**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** మున్సిపల్ చేర్పర్సన్ పొరాళు శిల్ప అధ్యక్షతన బుధవారం జరిగిన మున్సిపల్ సమావేశం రసాభసా అయింది. వార్డుల అభివృద్ధి. అజెండా అంశాలపై కౌన్సిల్ సభ్యుల అభ్యంతరం వ్యక్తం చేయగా, 4వ వార్డు కౌన్సిలర్" చేర్మెన్ సరిగా లేదు" అనడంతో చేర్పర్సన్ పొరాళు శిల్ప ఉవ్వెత్తున ఊగిపోయారు. సంయమనం కోల్పోయి తీవ్ర కోపోద్రేకానికి గురైన ఆమె నేమ్ బోర్డును ఫ్లోర్ పైకి విసిరి, నిన్ను వదలను అంటూ ఏకవచనంతో సంభోదిస్తూ నానా రభస చేశారు. 11.30 గంటలకు ప్రారంభం అయిన మున్సిపల్ సమావేశంలో అజెండాను చదివి వినిపించారు. ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు చొరవతో చంద్రబాబు నాయుడు రాయదుర్గం మున్సిపాల్టీ అభివృద్ధి కోసం రూ.50 కోట్లు ఇస్తానని నేమకల్లుకు వచ్చిన సందర్భంగా ప్రకటించారు. అందులో మొదటి విడతగా రూ.3 కోట్లు మంజూరు చేయగా, వాటిని కొన్ని వార్డుల అభివృద్ధికి కెటాయించినట్లు అజెండాలోని 1వ ఆంశంలో పొందుపరిచారు. దీనిపై 28వ వార్డు కౌన్సిలర్ పొరాళు గోవిందరాజులు అభ్యంతరం వ్యక్తం చేశారు. గత కౌన్సిల్ లోనే ఇందులో కొన్ని అంశాలను ఆమోదించకుండా మార్చాలని సూచించాము. ఆ అంశాలను మళ్లీ అలాగే పొందుపరిచారంటూ ప్రశ్నించారు. మేము ఈ అంశాన్ని ఆమోదించేది లేదంటూ ఖరాఖండిగా చెప్పారు. మిగిలిన వార్డుల పరిస్థితి ఏంటన్నారు? దీంతో మున్సిపల్ కమీషనర్ దివాకర్ రెడ్డి ఆ 8 అంశాలను తొలగిస్తాం, అందుకు సంబందించిన రూ.70 లక్షల నిధులను మిగిలిన వార్డులకు కెటాయిస్తామని హామీ ఇవ్వగా, అజెండా అంశాలను ఆమోదించారు. అలాగే టేబుల్ అజెండా ( అత్యవసర సమావేశం అజెండా) పై ఆయన కౌన్సిలర్లకు సమాచారమే లేదని, కౌన్సిల్ సభ్యులకు ముందుగా తెలుపకపోతే ఎలా? అన్నారు. ఈ అంశాలపై 4వ వార్డు కౌన్సిలర్ స్పందిస్తూ మనకు "చేర్మెన్ సరిగాలేదు" (అజెండా అంశాలు, వార్డులకు నిధుల కెటాయింపుపై కౌన్సిలర్ల తో చర్చించడం లేదనే ఉద్దేశ్యంతో) అన్నారు. ఈ మాటకు మున్సిపల్ చేర్ పర్సన్ పొరాళు శిల్ప రెచ్చి పోయారు. చేర్మెన్ సరిలేదంటూ నీవు ఎలా మాట్లాడావు? మా ఇంట్లో వారే నన్ను ఏమి అనడం లేదు. నీవెవడివి? అలా అనడానికి అంటూ కోపంతో ఊగిపోయారు. చైర్మన్ నేమ్ బోర్డును ఫ్లోర్ పై విసిరి కొట్టారు .ఒకానొక సమయంలో ఆమె ఆగ్రహావేశాలను చూసిన అధికారులు, కౌన్సిలర్లు ఏమి జరుగుతుందోనని ఉత్కంఠకు గురయ్యారు. ఆమె అంతటితో ఆగకుండా చేర్మెన్ సీటు నుండి లేచి కౌన్సిలర్ సీటు వద్దకు వచ్చి వేలు చూపుతూ నీవు ఎలా అన్నావు? నిన్ను ఊరికే వదలను. అంటూ వేలు చూపుతూ ఏకవచనంతో సంబోధించారు. సర్ది చెప్పబోయిన మహిళా కౌన్సిలర్లపై సైతం ఆమె మండిపాటు ప్రదర్శించారు. ఈ గొడవను తెలుసుకున్న పోలీసులు కౌన్సిల్ సమావేశ హాల్లోకి రంగప్రవేశం చేశారు. సమావేశం అనంతరం బయటకు వెళ్లబోయిన కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డిని అటకాయించారు. చేతిని అడ్డుపెట్టి నీవు ఎలా అన్నావో చెప్పు? లేకపోతే నిన్ను వదిలే ప్రశక్తే లేదంటూ రభస చేశారు. పోలీసులు, కౌన్సిలర్లు సారీ చెప్పాలని శ్రీనివాస్ రెడ్డికి సూచించగా, నేను తప్పుగా మాట్లాడలేదు, మాకు చేర్మెన్ ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదనే ఉద్దేశ్యంతోనే అలా అన్నాను. అందుకు ఆమె బాధ పడిఉంటే సారీ అన్నాడు. అయినా శాంతించని ఆమె కౌన్సిల్ హాల్ లోకి పదా అంటూ దభాయించారు. పోలీసులతో కలిసి కౌన్సిల్ హాల్లోకి వెళ్లగా, కమీషనర్ దివాకర్ రెడ్డి, డీఈ పొరాళు సురేష్ ను రప్పించి, అజెండా మా ఇంట్లో తయారవుతుందని, మా ఇంట్లో ముగ్గురు చేర్మెన్లు ఉన్నారంటూ ఆరోపిస్తున్నాడు. దీనికి మీరు సమాధానం చెప్పాలని అధికారులను అడిగారు. అందుకు శ్రీనివాస్ రెడ్డి బయట మాట్లాడిన మాటలు మీకు సంబంధం లేదు, నేను సమావేశంలో మాట్లాడలేదని అని అధికారులతో అన్నారు. అందుకు కమీషనర్ స్పందిస్తూ ఆ విషయాలు నేను మాట్లాడదలచుకోలేదు. అజెండా మాత్రం మేము క్షేత్ర స్థాయి పరిశీలన జరిపి, ఆ విషయాలపై చేర్మెన్ తో ఆమె చాంబర్ లో సంప్రదించి తుదిరూపు ఇచ్చి అజెండా తయారు చేస్తామని తెలిపారు. అనంతరం పోలీసులు కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి ని వెంటబెట్టుకుని బయటకు వెళ్లిపోయారు. బయటకు వెళు తున్న సమయంలో బయట నుండి వచ్చిన చేర్మెన్ తరపు వ్యక్తులు శ్రీనివాస్ రెడ్డిపై దూషణలు చేస్తూ రెచ్చిపోయారు. మున్సిపల్ సమావేశ రభస పై రాయదుర్గం పట్టణంలో చర్చనీయాంశం అయింది.

## ఖరీఫ్ పంటల సాగులో మెళకువలు పై రైతులకు శిక్షణ ..

**ఆత్మ సౌజన్యం వారి ఆధ్వర్యంలో ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.పద్మలత..**



**కూడేరు మేజర్ న్యూస్:** స్థానిక మండల కేంద్రం కూడేరు రైతు సేవా కేంద్రం యందు, మండల వ్యవసాయ అధికారి శుభకర్, అధ్యక్షతన ఆత్మ సౌజన్యం వారి సహకారంతో రైతులను ఉద్దేశించి ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి పద్మలత మాట్లాడుతూ. రైతులుభూసార పరీక్షాల ఆధారంగా ఎరువులు వాడకం గురించి అవగాహన కల్పించారు, నేల పోషక స్థితి తెలుసుకొని ఎరువుల వాడటం వల్ల అనవసర ఖర్చు తగ్గుతుందని సూచించారు, అదేవిధంగామేలైనయాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా పెట్టుబడులు తగ్గించుకోవచ్చని తద్వారా దిగుబడి పెరిగి ఆదాయం పెరుగుతుందనితెలియజేశారు. చీడపీడలను తొలిదశలోని గుర్తించి తక్కువ ఖర్చుతో నివారించుకోగల వేప కషాయాలు మొదలైన వంటి వాడటం ద్వారా చీడపీడలను సమర్థవంతంగాఎదుర్కోవచ్చని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శుభకర్, గ్రామ సర్పంచ్ లలితమ్మ,రైతు సేవా కేంద్రం సిబ్బంది నరేష్, లక్ష్మీదేవి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## "సారధ్యం"లో భాగంగా ర్యాలీ



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** ప్రధాని నరేంద్ర మోడీ వికసిత భారత్ సారథులుగా కార్యకర్తలను చేసేందుకు నిర్వహిస్తున్న రాష్ట్ర పర్యటన సారధ్యంలో భాగంగా అనంతపూర్ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన కార్యకర్తలతో భారతీయ జనతా యువమోర్చా అనంతపూర్ జిల్లా అధ్యక్షులు మంజుల వెంకటేష్ ర్యాలీ నిర్వహించారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రథసారధి పివిఎన్ మాధవ్ కి ఘన స్వాగతం తెలిపారు.

## మహిళలకు ఉచిత కుట్టుమిషన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గుమ్మనూరు



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మండలం నక్కన దొడ్డి గ్రామం నందు ఐఓసిఎల్ వారి ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత కుట్టు మిషన్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధులుగా గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి హాజరవడం జరిగింది. ఈ సందర్భంగా గుమ్మనూరు జయరాం, గుమ్మనూరు నారాయణ స్వామి మహిళలకు ఉచిత కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్దాయన మహిళల అభ్యున్నతి కోసం రాష్ట్ర వ్యాప్తంగా కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి శిక్షణ ఇచ్చే కార్యక్రమం అమలు పరిచారు. అదే విధంగా మన గుంతకల్లు నియోజకవర్గంలో ఐఓసీఎల్ వారు మహిళలకు ఎన్ఎసి వారి ద్వారా ఉచిత శిక్షణ ఏర్పాటు చేసి దాదాపుగా 50లక్షలు ఖర్చుతో నక్కన దొడ్డి, చుట్టు పక్కల 4గ్రామాల మహిళల కు ఉచితం గా కుట్టు మిషన్లు ఇస్తున్నారు. అందుకు ఐఓసీ వారికి ధన్యవాదము లు అని తెలిపారు. కుట్టు మిషన్ తో పాటు సిర్టిఫికెట్ కూడా అందించడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో గుం తకల్లు పట్ట ణ కూటమి నాయకులు, పాల్గొన్నారు.

**ప్రకటన**

అనంతపురం జిల్లా కురుగుంట గ్రామపంచాయతీ పొలం **సర్వే నంబర్ 95/1** లో ఫ్లాట్స్ **71, 72, 73, 74** శాశ్వత విక్రయం కాబడి ఈ ప్లాట్స్ కు సంబంధించి ఒరిజినల్ డాక్యుమెంట్స్ అన్ని ఎస్కే మహబూబ్ బాషా దగ్గర ఒరిజినల్స్ అన్నీ నా దగ్గర ఉన్నాయి ఎస్ ఖాదర్ వలీ చనిపోయినందున ముగింపు నాలుగు లక్షల 50 వేలు కు ఖరారు అయింది స్పందనలో పెట్టాము కేస్ సెటిల్మెంట్ చేసుకున్నాను.

**మరిన్ని వివరాలకు: ఎస్.కె ఎం భాష**

**Cell:98497 65238**

## కుక్కల దాడిలో 12 మేక పిల్లలు మృతి



**గుమ్మగట్ట ,మేజర్ న్యూస్ :** గుమ్మగట్ట మండలం కోనాపురం గ్రామంలో ఓబులేష్ కు చెందిన 12 మేకలు మరియు మేక పిల్లల్ని రాత్రి కుక్కలు దాడి చేయడం వల్ల 12 మేకలు మృతి చెందినాయి లక్ష యాభై వేల రూపాయలు నష్టం జరిగింది అని బాధితుడు ఓబులేష్ తెలియజేశారు. అధికారులు, ప్రభుత్వం మమ్మల్ని ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

## గౌరసంద్ర మారెమ్మ దేవత హుండీ లెక్కింపు రూ.51,300లు ఆదాయం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని వెలిసిన శ్రీ గౌరసంద్ర మారమ్మ దేవత ఆలయంలో బుధవారం ఆలయ కమిటీ సభ్యులతో కలిసి హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. భక్తాదులు అమ్మవారికి కానుకలు రూపేనా వేసిన నగదును లెక్కించగా రూ.51వేల 300లు ఆదాయం వచ్చిందని తెలిపారు. ఈ మొత్తాన్ని ఆలయ అభివృద్ధికి ఖర్చు చేస్తామని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రమేష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రవీందర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, తిప్పారెడ్డి, కలప్ప, ఆవులన్న యు. హనుమంత భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అనంతలో ముగ్గురు మొనగాళ్లు..

**గత కొన్ని రోజులుగా అనంతపురం నగరంలో బైక్ చోరీలకు పాల్పడుతూ పోలీసులకు, ముప్పు తిప్పలు పెడుతున్న బైక్ దొంగలు.**

**ప్రభుత్వ ఆసుపత్రిలో మెడికల్ కళాశాలలో**

**ప్రతి నెల 10 బైకుల మిస్సింగ్ తగ్గిన పోలీసుల నిఘా..**



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలో గత కొన్ని రోజులుగా బైకులు చోరీ అవుతున్నాయి సుమారు నగరంలో 20 నుంచి 30 బైకులు చోరీ అవుతున్నాయి ముగ్గురు దొంగలు ముగ్గురు మొనగాళ్ల వ్యవహరిస్తూ బైకులను దొంగలిస్తూ చూపిస్తున్నారు. బైక్ రైడర్లు ప్రతిరోజు బైకులు పోతున్నాయని స్టేషన్లో చుట్టూ తిరుగుతున్నారు. బైకులు పోయాయని స్టేషన్కు వస్తే నామమాత్రపు ఫిర్యాదు తీసుకుంటున్నారు ఏ బైక్ ను పోయినట్లు కేసు నమోదు చేయడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రతిరోజు ఎక్కడ వచ్చుట బైక్ పోవడం ఆనవాయితీగా మారింది. పై ఫోటోలో కనిపిస్తున్న ముగ్గురు దొంగలు ప్రతిరోజు దొంగతనాలు చేస్తూ అనంతపురం నగరంలోనే తిరుగుతూ బైక్లను దర్జాగా దొంగతనాలు చేస్తున్నారు.

## నూతన ఆర్ఐగా బాధ్యతలను స్వీకరించిన సందీప్



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ పట్టణం నందు గత కొన్ని నెలలుగా ఆర్ఐ స్థానం ఖాళీగా ఉన్నందున ఆర్ఐ ఇన్చార్జి చంద్రశేఖర్ కొన్ని రోజులు సేవలందించారు. వారు రాయదుర్గం బదిలీ కాగా వారి స్థానంలోన గుత్తి నుండి వచ్చిన సందీప్ ఆర్ఐ బుధవారం పదవి బాధ్యతలను స్వీకరించారు. నూతన ఆర్ఐ కి రెవిన్యూ సిబ్బంది ఘన స్వాగతం పలికారు.

## ఆర్థికంగా ఎదగడానికి చేయూతనివ్వండి...

### - కలెక్టర్ టీఎస్ చేతన్..



పుట్టపర్తి, మేజర్ న్యూస్: పి4 కార్యక్రమంలో భాగంగా నిరుపేదలకు చేయూతనివ్వాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ జిల్లాలోని వివిధ భారీ పరిశ్రమల యజమానుల ప్రతినిధులకు పిలుపునిచ్చారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) పై జిల్లాలోని వివిధ భారీ పరిశ్రమల యజమానుల ప్రతినిధులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పి4 కార్యక్రమంలో భాగంగా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సి ఎస్ ఆర్) క్రింద జిల్లాలోని వివిధ భారీ పరిశ్రమల యజమానుల ప్రతినిధులతో బిలో పావర్టి లైన్ క్రింద ఉన్న 20% నిరుపేద ప్రజలకు పి4 కార్యక్రమం ద్వారా ఆర్థికంగా ఎదగడానికి చేయూతనివ్వాలన్నారు. ఈ విషయంపై ఆయా పరిశ్రమలు యజమానులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఓ విజయ్ కుమార్, పరిశ్రమల శాఖ జిఎం నాగరాజా, డిక్కీ జోనల్ ప్రతినిధి కోలా వెంకటరమణ, వివిధ భారీ పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మణిమకుటం ఢిల్లీ సీఎం రేఖ గుప్త..

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం..



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** ఆర్యవైశ్య తొలి మహిళా ముఖ్యమంత్రిగా ఎన్నికై రాష్ట్ర ప్రభుత్వాన్ని సమర్థవంతంగా నడిపిస్తూ సీఎం రేఖ గుప్తా అద్భుతమైన పాలన అందిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య యువజన అధ్యక్షులు దూపకుంట్ల శబరి వరప్రసాద్ అన్నారు. రాష్ట్ర ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తా సేవలను కొనియాడుతూ.. ఆమెను ఆర్యవైశ్య యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు శబరి వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి అత్తులూరి కృష్ణ కిరణ్, ఆంధ్రప్రదేశ్ బిజెపి యువమోర్చా అధ్యక్షులు మిట్ట వంశీ లు ఘనంగా సన్మానించారు. ఆర్యవైశ్యుల మణిమకుటం రేఖ గుప్త అని.. ఆమె స్ఫూర్తితో ఆర్యవైశ్య మహిళలు రాజకీయరంగంలో కూడా రాణించాలని శబరి వరప్రసాద్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువజన సంఘం 26 జిల్లాల అధ్యక్షులు సభ్యులు పాల్గొన్నారు.

## అనంతపురం నగరంలోని కస్తూరిబా స్కూల్లో ముగ్గురు మైనర్ బాలికల మిస్సింగ్




అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని తాడిపత్రి బస్టాండ్ వద్ద కస్తూరిబా స్కూల్లో నేదు ఉదయం ముగ్గురు బాలికలు స్కూల్ కి వచ్చారు స్కూల్ నుంచి బయటకు వెళ్లిపోయారు. సాయంత్రం ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులు స్థానిక వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు. వేగంగా స్పందించిన పోలీసులు ఫిర్యాదు చేసిన గంటలోపే యువతులను ట్రేస్.. బెంగళూరు సమీపంలోని హెబ్బాల్ వద్ద ఉన్నట్లుగా గుర్తింపు తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడంతో తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. తమ పిల్లల కోసం పోలీసులు వెంటనే స్పందించడంపై హర్షం వ్యక్తం చేశారు.



బెంగుళూరులోని బెంగళూరు ప్యాలెస్‌లో జరిగిన బిజెపి నాయకులు పైలా నరసింహయ్య కుమార్తె పెళ్లి రిసెప్షన్ వేడుకలో గౌరవ తాడిపత్రి మునిసిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి గారు పాల్గొని శుభాశీస్సులు అందించారు.



# కదిరి ప్రాంతాన్ని టూరిజం సర్క్యూట్ గా అభివృద్ధి చేస్తాం

### - రోడ్డు విస్తరణకు అందరి అభిప్రాయం మేరకే నిర్ణయం తీసుకుంటాం

### - ఊరు అభివృద్ధి, సౌలభ్యం కోసమే పాటు పడదాం - ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్




కదిరి, మేజర్ న్యూస్ : కదిరి ప్రాంతాన్ని టూరిజం సర్క్యూట్ గా అభివృద్ధి చేస్తున్నా మని అందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం ప్రసాద్ స్కీం కింద లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ సుంద రీకరణ, స్వామి వారి కోనేరుఅభివృద్ధి, ఇతర అభివృద్ధి పనుల కోసం నిధులు కేటాయించిందని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలి పారు. బుధవారం పట్టణంలోని మున్సి పల్ కార్యాలయం సమావేశభవనం నందు పట్టణ ప్రము ఖులు, రాజకీయ పార్టీల నాయకులు, ముస్లిం మైనార్టీ మత పెద్దలతో ఎమ్మెల్యే పట్టణ అభివృద్ధిపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి చర్చిం చారు. కదిరి పట్టణం మరింత పరిశుభ్రతగా, మంచి వాతావరణం కలిగి ఉండి, పట్టణ వాసులు ప్రశాంత వాతావ రణంలో గడపాలని, జీవన ప్రమాణ స్థాయి మరింతగా మెరుగు పడాలని ఉద్దేశంతో కదిరి పట్టణ అభి వృద్ధికి కృషి చేస్తు న్న ట్లు ఎమ్మెల్యే తెలిపారు. అందులో భాగంగానే వచ్చే నెలలో వినాయక చవితి పర్వదినం పట్టణంలో విద్యుత్ సమస్య లేకుండా చూసేందుకు విద్యుత్ టవర్స్ ఏర్పాటు ను ప్రారంభించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రోడ్డు విస్తరణ చేపడితే... విస్తరణలో షాపులు, వ్యాపార దుకాణాలు, ఇల్లు కోల్పోయే వారి కి 2013 సంవత్సర చట్టం మేరకు పరిహా రం మంజూరు చేయ డం జరుగుతుందని తెలియజేశారు. సహృద యంతో పట్టణ ప్రజలకు మంచి జరగాలి మంచి ఆలోచనతో ముందు కు వస్తే రోడ్డు విస్తరణ చేపట్టి పట్టణాన్ని మరింత సుందరంగా మరింత అభివృద్ధిగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే తెలిపారు. సమావేశంలో కదిరి ఆర్డీవో ఎన్ వి ఎస్ శర్మ, మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ డీఎస్పీ శివ నారాయణస్వామి మాజీ ఎమ్మెల్యే పార్థసారథి జనసేన ఇంచార్జ్ భైరవప్రసాద్, లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ అర్చకులు వసంత స్వామి, పీఠాధిపతి హజరత్ సయ్యద్ షాహమీర్ ఖాద్రి, రాజకీయ పార్టీల నాయకులు, కౌన్సిలర్లు, పుర ప్రముఖులు, ముస్లింలు పాల్గొన్న వారిలో ఉన్నారు.

### నల్లమాడ సిఐ బాధితులు ఎందరో...

# సీఐతో మాకు న్యాయం జరగదు..!

### - నల్లమాడ పోలీస్ స్టేషన్ చుట్టూ తిరగలేకపోతున్నాం - పోలీస్ ఉన్న తాధికారులు స్పందించాలి



**పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్:** నల్లమాడ సర్కిల్ ఇన్స్పెక్టర్ వల్ల తమకు అన్యాయం జరిగిందని పోలీస్ స్టేషన్‌కు వెళితే ఆ అధికారి తమకు న్యాయం చేయకపోగా, మమ్ము లనే భయభ్రాంతులకు, బెదిరింపులకు పాల్పడుతున్నట్లు పలువురు సీఐ బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వివరాలలోకి వెళితే.. మండల కేంద్రమైన నల్లమాడతో పాటు సమీప గ్రామాలలో జరుగుతున్న పలు సంఘటనలపై న్యాయం చేయాలని పోలీస్ స్టేషన్ కు వెళితే నల్లమాడ సీఐ మమ్మల్ని దోషులుగా చిత్రీకరించి తమకు అన్యాయం చేస్తు న్నారని వాపోయారు. నల్లమాడలోని వైయస్సార్ సర్కిల్ నందు బిర్యాని హోటల్ నిర్వాహకుడు ఉదయతుల్లా అనే వ్యక్తి పలువురి వద్ద అప్పులు చేసి హోటల్ మూసి వేయడం జరిగిందని, ఈ క్రమం లోనే ఉదయతుల్లా సోదరుడు అలీ అనే వ్యక్తికి హోటల్లో ఉన్న సామాన్లు అమ్మి వేశా డని ఆ హోటల్లో సామాన్లు తీసుకు వెళ్లడానికి వచ్చిన వారిని తమకు డబ్బులు ఉదయ తుల్లా అప్పు చేసి ఉన్నాడని, మా డబ్బు లు ఇచ్చి మీ వస్తువు లను తీసుకువెళ్లాలని అప్పులు ఇచ్చిన బాధితులు అలీ భాష కు తెలపడంతో మరు సటి రోజు పోలీస్ స్టేషన్ వద్దకు వెళ్లి సిఐ నరేందర్ రెడ్డి కి మాపైన ఫిర్యాదు చేశారన్నారు. డబ్బు లు ఇచ్చి కేసులు మా పైన పెట్టడం ఎంత వరకు న్యాయమని సిఐకు విన్నవిం చుకున్నామని మురళీధర్ రెడ్డి, రామ చంద్రలు తెలిపారు. హోటల్ నిర్వహణ సమయంలో ఉదయ్ తుల్లా మురళీధర్ రెడ్డి ద్వారా హోటల్ కు చికెన్ అప్పు ఇచ్చే వారని, చికెన్ అప్పు రూ.30 వేలు ఇవ్వా ల్సి ఉందని, రామ చంద్ర, మురళీధర్ రెడ్డి షాపులోనే పనిచేసే వాడని ఉదయతుల్లా నమ్మకంగా ఉండడం తో అప్పు రూ.15వేలు ఇచ్చినట్లు తెలిపారు. చౌటుకుంటపల్లి గ్రామా నికి చెందిన ప్రభాకర్ అనే వ్యక్తికి రూ. 80 వేలు ఇవ్వాల్సి ఉందన్నారు. ప్రభాకర భార్య ఉదయతుల్లా హోటల్లోనే పనిచేసేది అతని భార్య కూడా మూడు నెలల జీతం ఇవ్వాల్సి ఉందన్నారు. హోటల్ సామాన్లు తరలిస్తున్న సమయంలో మాకు ఇవ్వాల్సిన డబ్బులు ఇచ్చి తీసుకెళ్లాలని చెప్పడం జరిగిందని ఉదయతుల్లా అప్పు నాకు సంబంధం లేదని ఇచ్చిన వారితో వసూలు చేసుకోవా లని అలీ భాష తెలప డంతో ఆ డబ్బులు ఇచ్చి సామాన్లు ఎత్తు కెళ్లాలని అంతవరకు దుకాణానికి తాళం వేస్తామనిరామచంద్ర తెలిపినట్లు వివరిం చారు. ఈ విషయంపై మురళీధర్ రెడ్డి పైన రామచంద్ర, ప్రభాకర్ పైన స్థానిక పోలీస్ స్టేషన్ నందు అలీ భాష ఫిర్యాదు చేశా డని తెలిపారు. సీఐ నరేంద్రరెడ్డి తమను స్టేషన్ కు పిలిపించి విచారించాడని, చికెన్ కొట్టే నీవు అతనికి డబ్బులు ఎందుకు ఇచ్చావు అని మమ్మ ల్ని దూషించి కొట్టడా నికి వచ్చి అసభ్య పదజాలంతో దూషిం చాడన్నారు. మేము ఇచ్చిన డబ్బులు ఇప్పించాలని వేడు కున్నా సీఐ వినకుండా మీరే డబ్బులు ఇచ్చిన వ్యక్తిని పిలిపించుకొని ఎక్కడ ఉంటే అక్కడికి వెళ్లి సమస్య పరిష్క రించుకోవాలని ఆ సమస్యను మా దృష్టికి తీసుకురావద్దని తెలిపాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే గ్రామానికి చెందిన పందుల పెంపకం దారు వెంకటయ్య మే 9వ తేదీన మండల కేంద్రమైన నల్లమాడ లో గుర్తు తెలియని వ్యక్తులు ఆరు లక్షలు విలువ చేసే తన పందులను ఎత్తుకె ళ్లారని, పందులు ఎత్తుకెళ్లిన వారి వివరాల కోసం ఆరా తీస్తూ తన ఆటోలో వెళ్లి తిరిగి వస్తుండగా, 11వ తేదీ ఓ ద్విచక్ర వాహనం తమ ఆటోను ఢీకొన్నద న్నారు. ఈ ఘటనలో తన భార్య తీవ్రంగా గాయపడి మృతి చెందిందన్నారు. పందులు చోరీకి గురైన సంఘటనతో పాటు తన భార్య మృతి చెందిన విషయాన్ని పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేశానని బాధితుడు వెంక టయ్య పేర్కొన్నారు. సంఘటనకు సంబం ధించి పోలీసులు తన ఆటోను పోలీస్ స్టేషన్ కు తీసుకువెళ్లి అక్కడే ఉంచుకున్నారన్నారు. తన ఆటోకు అన్ని క్లియరెన్స్ లు ఉన్నా కూడా పోలీస్ స్టేషన్లోనే ఉంచుకున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. పందుల చోరీ జరిగి దాదాపు రెండు నెలలు అవుతున్నా పందులను చోరీ చేసిన వారి వివరాలు తెలిసినప్పటికీ పోలీ సులు ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఈ విషయంపై తాను జిల్లా ఎస్పీ కార్యాలయంలో జరిగే ప్రజా సమస్యల పరి ష్కార వేదికలో ఫిర్యా దు చేశానని, అక్కడి అధికారులు తన ఫిర్యాదును తిరిగి నల్లమాడకు పంప డంతో తన ఫిర్యాదుపై ఇంతవరకు ఎలాంటి స్పందన కనిపించలే దన్నారు. ఆటో ప్రమాదానికి గురైన ఘటనలో తనపైనే కేసు నమోదు చేశారని, అయితే ఇప్పటి వరకు తన ఆటోను రిలీజ్ చేయలేద న్నారు. ఈ విషయం లో జిల్లా అధికారులు తనకు న్యాయం చేయకపోతే తనకు ఆత్మహత్య శరణ్యమని వెంకటయ్య వాపోయారు. నల్లమాడ మండలంలోని చెరువువాండ్లపల్లి సమీపంలో జరుగు తున్న జాతీయ రహ దారి నిర్మాణంలో భాగంగా అక్కడ పనిచేసేవారు భారీ పేలుళ్లు జరుపుతు న్నారని, రైతు ఎనుముల రమేష్ కుమార్ రెడ్డి తెలిపారు. తాను మల్బరీ సాగు చేస్తున్నానని, రహదారి నిర్మాణంలో భారీ ఎత్తున పేలుళ్లు జరుపుతుండడంతో అక్కడి నుంచి వచ్చే పొగ, దుమ్ము, ధూళి తో ఇప్పటివరకు తనకు రెండు మల్బరీ పంటల నష్టం జరిగిం దని, ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ వారు స్పందించడం లేదని రైతు రమేష్ కుమార్ రెడ్డి వాపోయారు. పేలుళ్ల సమయంలో తగిన జాగ్రత్తలు చేప ట్టి పనులు చేసుకో వాలని కోరుతూ తాము ఫిర్యాదు చేస్తే అధికారులు తమకు ఎలాంటి న్యాయం చేయలేదన్నారు. అందుకోసం జిల్లా అధికారులు విచారణ నిష్పక్షపాతంగా చేసి న్యాయం చేయాలని బాధితులు వేడుకుంటున్నారు.. నల్లమాడ మండలంలోని కాక ఆమడగూరు, ఓడిసి మండలాల్లో సైతం సిఐ బాధితులు ఉన్నారని.. వారు బయటకు వచ్చి చెప్పుకోవడానికి సైతం భయపడుతున్నట్లు తెలుస్తోంది. ఉన్న తాధికారులు న్యాయం చేస్తారని ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు.





## పోతులకుంటలో కేంద్ర బృందం పర్యటన



కొత్తచెరువు, మేజర్ న్యూస్: స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్-2025లో భాగంగా కేంద్ర బృంద సభ్యులు బుధవారం మండలంలోని పోతులకుంట, మరకుంట పల్లి గ్రామాలలో పర్యటించారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రం, గ్రామపంచా యతీ కార్యాలయం, ఆయుర్వేదిక్ హాస్పిటల్, చెత్త సేకరణ సంపద కేంద్రాలను సందర్శించారు. గ్రామంలో ఉన్న గృహాలు మరుగు దొడ్డు, మంచినీటి వసతి, పరిసరాల పరిశుభ్రతలను ప్రత్య క్షంగా పరిశీలించారు. గ్రామంలో పరిశుభ్రత, కనీస అవసరాలకు సంబంధించి వసతు లపై ప్రజలతో ఆరాతీ శారు. ఈ కార్యక్రమం లో కేంద్ర బృంద సభ్యులు రామాంజ నేయులు, జిల్లా ఎస్బీఎమ్ కోఆర్డినేటర్ శ్రీనివాసులు, పంచా యతీ కార్యదర్శి డి.విజయ్ కుమార్ డిప్యూటీ ఎంపీడీవో అశోక్ కుమార్ రెడ్డి, ఆర్డబ్ల్యూ ఎస్ ఏఈ ఓబులేసు, ఎస్.బి.ఎం మండల కోఆర్డినేటర్ రామాంజనేయులు పాల్గొన్నారు.

## నేటి నుంచి పంటల నమోదుకు అవకాశం



ధర్మారం టౌన్ మేజర్ న్యూస్: మండలంలో వివిధ పంటలు సాగు చేసిన రైతులు రైతు సేవ కేంద్రంలో పంట నమోదును చేసుకునే వెసులుబాటులో ప్రభుత్వం కల్పించిందని వీటిని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని వి హెచ్ఎ అధికారిని శిరీష పేర్కొన్నారు. బుధవారం మండలంలోని చిగిచెర్ల రైతు సేవ కేంద్రం పరిధిలో ఉన్న రైతులను స్వయంగా సాగు చేసిన పంటల వద్దకు తీసుకెళ్లి క్షేత్రస్థాయిలో ఆమె పరిశీలించారు. ఈ పంట నమోదు చేయడానికి ఆధార కార్డు పాస్ బుక్ వన్ బి, బ్యాంకు ఎకౌంటు దరఖాస్తు ఫారం లో మీరు ఏ పంట పెట్టారో ఆ పంటను దరఖాస్తులు సూచించాలన్నారు. రైతు సేవ కేంద్రం లో ఇచ్చి పంట పెట్టిన ప్రతి రైతు ఈ పంట నమోదు చేయించుకోవాలి ఆమె కోరారు. ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు, రైతులు చిగిచెర్ల రాఘవరెడ్డి, పార్థరెడ్డి, అజయ్, ఆనంద్ పాల్గొన్నారు.

## సేవామూర్తి లలితమ్మ పదవీ విరమణ: ఆత్మీయ సన్మానం



తాడిమర్రి, మేజర్ న్యూస్ : మండలంలో ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రిలో పనిచేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్గా సేవలందించిన శ్రీమతి లలితమ్మ బుధవారం రోజున న పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రాంగణంలో జరిగిన ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమంలో ఆమె చేసిన నిస్వార్థ సేవలను పలువురు కొనియాడారు.ఈ కార్యక్రమానికి డిప్యూటీ డిఎంహెచ్ఓ చెన్నారెడ్డి అధ్యక్షత వహించారు. డాక్టర్లు హరిత నర్సులు, ఇతర పారామెడికల్ సిబ్బందితో పాటు ఆసుపత్రి ఉద్యోగులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా చెన్నారెడ్డి మాట్లాడుతూ, లలితమ్మ గారు తన సుదీర్ఘ సేవా కాలంలో ఎంతోమంది ప్రజలకు ఆరోగ్య సేవలను అందించారని, గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆరోగ్య అవగాహన కల్పించడంలో ఆమె పాత్ర అమోఘమని ప్రశంసించారు. లలితమ్మ అందరికి అనంతపురం వారి రుచికరమైన కమ్మని విందు భోజనం అందించారు .

## చంద్రబాబును నమ్మితే మోసం గ్యారంటీ
### - హిందూపురం వైసిపి ఇంచార్జ్ టిఎన్ దీపికమ్మ విమర్శ



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : గత ఎన్నికల చంద్ర బాబు నాయుడు ఇచ్చిన హామీలు నేటికీ అమలు చేయలేదని... చంద్రబాబును నమ్మి తే మోసం గ్యారంటీ అని హిందూపురం వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త టిఎన్ దీపికమ్మ ఆరోపిం చారు. బాబు షూరి టీ.. మోసం గ్యారంటీ కార్య క్రమాన్ని బుధ వారం కొనసాగించారు. చిలమత్తూరు మండల పరిధిలోని దేమకత్తేపల్లి, టేకు లోదు, కోడూరు, చాగలేరు, పలగ లపల్లి, సోమగట్ట, మరసలపల్లి, కొడికొండ పంచాయ తీలలో వైసీపీ మండల కన్వీనర్ ఎస్.రాముకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో "బాబు షూరిటీ- మోసం గ్యారెంటీ"చేపట్టారు. ప్రతి గడపగడపకు తిరిగి చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్-6 హామీలను గాలికి వదిలేశారని,అధికారంలోకి వచ్చి 13 నెలలు కావస్తున్నా ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. చంద్రబాబుని నమ్మి ఓటు వేసినందుకు అన్ని వర్గాల ప్రజలు మోసపోతున్నారని ఆరోపించారు. ఈ విషయాలు అన్నింటిని ప్రజలు అందరూ గమనించి రాబోవు రోజులలో ఈ ప్రభు త్వానికి బుద్ధి చెప్పాలని దీపికమ్మ పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో వైయ స్సార్సిపి ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్య కర్తలు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గాయపడిన కార్యకర్తను పరామర్శించిన తెదేపా నాయకులు



పరిగి మేజర్ న్యూస్: మంగళవారం రాత్రి గణపతిపల్లికి చెందినటువంటి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఆంపన్న ప్రమాదవశతు గాయపడగా రాష్ట్ర మంత్రి సవితమ్మ ఆదేశాలమేరకు హిందూపురం లోని బాలాజీ హాస్పిటల్ కు వెళ్లి పరామర్శించడం జరిగింది .ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గోవింద్ రెడ్డి తెలుగు యువత జిల్లా కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి మాజీ జడ్పీటీసీ సూర్యనారాయణ, బీచగానిపల్లి సర్పంచ్ బాలాజీ, ఫైవ్ మ్యాన్ కమిటీ మెంబర్ వెంకటేష్,పరిగి శ్రీనివాసులు,నాగభూషణ,తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలను పరిష్కరించడానికే మీ సమస్య - మా బాధ్యత
### - తుమ్మల సచివాలయం వద్ద అర్జీలు స్వీకరించిన టిడిపి నేతలు



ధర్మవరంటౌన్ మేజర్ న్యూస్: గత వైకాపా ప్రభుత్వంలో వ్యవస్థలను విచ్చిన్నం చేసి ప్రజల సమస్యలకు పరిష్కారం చూపకుండా ఇబ్బంది పెడుతున్నారని స్థానిక నేతల విన్నపాలతో ధర్మవరం టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ మీ సమస్య మా బాధ్యత అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ధర్మవరం నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ మహేష్ చౌదరి, మాజీ జెడ్పిటిసి మేకల రామాంజనేయులు పేర్కొన్నారు. ధర్మవరం రూరల్ మండల పరిధిలోని తుమ్మల సుబ్బారావు పేట పంచాయతీలకు గాను తుమ్మల సచివాలయం వద్ద గ్రీవెన్స్ కార్యక్రమాన్ని బుధవారం మండల టిడిపి నేతలు స్థానిక నాయకులు సచివాలయ సిబ్బందితో కలిసి నిర్వహించారు. ఈ గ్రీవెన్స్ కు పెద్ద ఎత్తున ప్రజలు తమ సమస్యలను అర్జీలు ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు మాట్లాడుతూ ఈ గ్రీవెన్స్ కు పెన్షన్లు ఇళ్ల స్థలాలు హౌసింగ్ వంటి వాటి పై ఫిర్యాదులు అందాయని తెలిపారు. గత ప్రభుత్వంలో అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందలేదని అందుకే పెద్ద ఎత్తున ప్రజలు సంక్షేమ పథకాలు ఇవ్వాలని కూటమి ప్రభుత్వానికి అర్జీలు అందజేస్తున్నారని అన్నారు. దాదాపు 150 వరకు అర్జీలు వచ్చాయన్నారు. ప్రజల సమస్యలను ధర్మవరం టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కరించేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గొట్లూరు శ్రీనివాసులు ,మండల కన్వీనర్ లక్ష్మన్న, మేకల రామాంజనేయులు, విజయ్ చౌదరి,భాస్కర్ చౌదరి, పోతుకుంట రవి,జంగం నరసింహులు, అమరా సుధాకర్, పోతుకుంట రమేష్ మల్లేనిపల్లి చంద్ర, తుమ్మల నరసింహారెడ్డి సుబ్బారావు పేట విశ్వనాథ్, నేలకోట రామ్మోహన్ రెడ్డి, ఐటీడీపీ రాము, అమరేంద్ర, ,నారా పురుషోత్తం, పోతులనాగేపల్లి ఆదెప్ప, తదితరులు పాల్గొన్నారు. నేడు ధర్మపురి రావుల చెరువు పంచాయతీలో మండల పరిధిలోని ధర్మపురి రావుల చెరువు పంచాయతీలో మీ సమస్య మా బాధ్యత కార్యక్రమం గురువారం నిర్వహిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ మండల నాయకులు తెలిపారు ఆయా గ్రామపంచాయతీలో సమస్యలను అర్జీలు రూపంలో ఆయా సచివాలయాల వద్ద అందజేయాలని కోరారు.

## జక్కంపూటి సత్యనారాయణ, పరిటాల శ్రీరామ్‌తో భేటీపై ఆసక్తికర చర్చ!
### - కొంతకాలంగా రాజకీయాలకు దూరంగా ఉన్న కీలక నేత.. భవిష్యత్ రాజకీయాలపై సర్వత్రా ఉత్కంఠ





బత్తలపల్లి మేజర్ న్యూస్: మండల రాజకీయాల్లో ఒకప్పుడు కీలక పాత్ర పోషించిన, గొప్ప నాయకుడిగా పేరున్న జక్కంపూటి సత్యనారాయణ, సుదీర్ఘ విరామం తర్వాత తిరిగి రాజకీయాల్లో క్రియాశీలకంగా మారే అవకాశం కనిపిస్తోంది. బుధవారం యువ నాయకుడు పరిటాల శ్రీరామ్‌తో ఆయన భేటీ అవ్వడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. గత కొంతకాలంగా జక్కంపూటి సత్యనారాయణ పార్టీ కార్యక్రమాలకు, రాజకీయ కార్యకలాపాలకు దూరంగా ఉంటున్నారు. వ్యక్తిగత కారణాల వల్ల ఆయన రాజకీయాలకు స్వచ్ఛందంగా విరామం ఇచ్చారా, లేక పార్టీలో అంతర్గత పరిణామాల వల్ల దూరమయ్యారా అనే దానిపై స్పష్టత లేదు. అయితే, ఆయనకున్న ప్రజాదరణ, నాయకత్వ లక్షణాల కారణంగా తిరిగి క్రియాశీలక రాజకీయాల్లోకి రావాలని ఆయన శ్రేయోభిలాషులు, మద్దతుదారులు చాలా కాలంగా కోరుకుంటున్నారు. ఈ నేపథ్యంలో, పరిటాల శ్రీరామ్‌తో ఆయన భేటీ అవ్వడం అనేక ఊహాగానాలకు దారితీసింది. ఇది కేవలం మర్యాదపూర్వక భేటీనా లేక రాజకీయంగా కీలకమైన చర్చలు జరిగాయా అనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది. ఒకవేళ ఈ భేటీ రాజకీయ పరమైనదే అయితే, జక్కంపూటి సత్యనారాయణ తిరిగి తెలుగుదేశం పార్టీలో చురుకుగా పాల్గొంటారా. జక్కంపూటి సత్యనారాయణ తిరిగి రాజకీయాల్లోకి వస్తే, అది మండల రాజకీయాల్లో గణనీయమైన ప్రభావం చూపే అవకాశం ఉంది. పరిటాల శ్రీరామ్, యువ నాయకుడిగా, భావి తరాల రాజకీయాలకు ప్రతినిధిగా నిలుస్తున్న ప్రస్తుత తరుణంలో, ఈ కలయిక భవిష్యత్ రాజకీయ పరిణామాలకు ఏ విధంగా దారితీస్తుందో వేచి చూడాలి. ఈ పరిణామంపై పార్టీ వర్గాలు, రాజకీయ విశ్లేషకులు నిశితంగా గమనిస్తున్నారు. జక్కంపూటి సత్యనారాయణ తదుపరి అడుగులు ఏమిటన్నది త్వరలోనే స్పష్టమయ్యే అవకాశం ఉంది.

## కీర్తన ఫైనాన్స్ - గోల్డ్ ఫైనాన్స్ మోసాలపై విచారణ చేపట్టాలని మహిళల ఆందోళన



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** కీర్తన ఫైనాన్స్ గోల్డ్ ఫైనాన్స్ మోసాలపై విచారణ చేపట్టాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి జి. సంతోష్ కుమార్, ఎన్ఎఫ్ఐడబ్ల్యు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ.పద్మావతి అన్నారు. మాట్లాడుతూ: తిలక్ రోడ్‌లో నడుస్తున్న కీర్తన ఫైనాన్స్ సంస్థ ఆర్బీఐ మార్గదర్శకాలను ఉల్లంఘిస్తూ, ఎలాంటి భద్రతా ప్రమాణాలు లేకుండా కార్యకలాపాలు నిర్వహిస్తూ, రెండు కేజీలకు పైగా బంగారాన్ని అక్రమంగా దాచి ఉంచిన విషయం బహిర్గతమైందన్నారు. ఈ మోసాలకు ప్రధాన నిందితుడిగా ఉన్న వ్యక్తి ఈ ప్రైవేట్ బ్యాంక్ మేనేజర్ అయినప్పటికీ, ప్రాంతీయ పోలీస్ శాఖ సమగ్ర విచారణ జరపకుండా దోషులను రక్షించే వైఖరి అవలంబించడం అత్యంత బాధాకరమని తెలిపారు. బాధితుల తరఫున కార్యాలయాన్ని ప్రశ్నించేందుకు వెళ్లిన ఏఐవైఎఫ్ నాయకులను అరెస్ట్ చేయడం, ప్రజాస్వామ్య హక్కులపై దాడిగా పేర్కొన్నారు. బాధితుల ఫిర్యాదులు ఉన్నప్పటికీ సంస్థను కొనసాగనివ్వడం వల్ల మరిన్ని ప్రజలు మోసపోవడానికి అవకాశం ఉందన్నారు. నిందితుడిపై ఇప్పటివరకు చర్యలు ఎందుకు తీసుకోలేదని, తక్షణంగా సమగ్ర విచారణ చేపట్టాలి. కీర్తన ఫైనాన్స్ కార్యాలయాన్ని సీజ్ చేయాలి. బాధితులకు న్యాయం కల్పించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి. ఈ నేపథ్యంలో ఈ రోజు ఉదయం కీర్తన ఫైనాన్స్ ఎదు ప్రశ్నించడానికి వెళ్ళినా వెళ్లిన ఏఐవైఎఫ్ ఎన్ఎఫ్ఐడబ్ల్యు నాయకులపై అక్రమ అరెస్టులు జరగడం ప్రజల్లో తీవ్ర అనుమానాలు కలిగిస్తోందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సపై డబ్ల్యు జిల్లా అధ్యక్షులు పార్వతి ప్రసాద్ దేవేంద్ర నగర అధ్యక్ష కార్యదర్శులు ఆనంద్ శ్రీనివాస్, కన్నాశర్మాస్, ఎన్ఎఫ్ఐ డబ్ల్యు నగర నాయకులు జానకి, యశోదమ్మ, కమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ విగ్రహావిష్కరణకు తరలిరండి: సర్పంచ్



అమడగూరు, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ తెలుగువారి ఆత్మగౌరవాన్ని యావత్ ప్రపంచాన్ని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నేడు పుట్టపర్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, పుట్టపర్తి శాసనసభ్యులు పల్లె సింధూర రెడ్డి ముఖ్య అతి థులుగా హాజరవుతున్నారు. మండలం లోని ం పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొనాలని స్థానిక సర్పంచ్ షబ్బీర్ పిలుపునిచ్చారు.

## పలు వివాహ కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలం గుమ్మేపల్లి గ్రామానికి చెందిన అనంతపురం జిల్లా టిడిపి అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి తమ్ముడు టిడిపి నాయకుడు దేగల శ్రీనివాసుల కుమార్తె వివాహ కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ హాజరయ్యారు. పెండ్లికూతురుని చేయు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం పలు వివాహ కార్యక్రమాలలో పాల్గొని నూతన వధూవరులను ఆమె ఆశీర్వదించారు.ఈకార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్యకు గల కారకులను అరెస్ట్ చేయాలి

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : తలుపుల రాజనాళ్లపల్లి గ్రామానికి చెందిన వడ్డే నవీన్ కుమార్ సోమవారం గొలుసు దొంగలించాడని అక్రమంగా కేసు పెట్టడంతో ఆత్మహత్య చేసుకున్నాడు. ఆత్మహత్య చేసుకోవడానికి కారుకులైన వారిని అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం వడియరాజుల మండల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో వడియ రాజుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు ఇడగొట్టు ఆంజనేయులు, ప్రచార కమిటీ రాష్ట్ర కన్వీనర్ చెన్నకేశ వులు, గౌరవా అధ్యక్షుడు ఇడగొట్టు వీరాంజనేయులు, గౌరవ సలహాదారుడు కుంచపు శ్రీనివాసులు, నాగరాజు, గంగులప్ప పాల్గొన్నారు.

## నేడు ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ



అమడగూరు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు దివంగత ముఖ్య మంత్రి నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణ కార్యక్రమం నేడు నిర్వహిస్తున్నట్లు మండల టిడిపి కన్వీనర్ గోపాల్ రెడ్డి, రాష్ట్ర ఎస్టీ సెల్ ఖాలే నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హాజరై ఎన్టీఆర్ విగ్రహావి ష్కరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారి పేర్కొన్నారు. కార్యక్రమానికి మండలంలోని టిడిపి నాయకులు ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, బూత్ కమిటీ ఇన్చార్జులు సభ్యులు, కార్యకర్తలు అభిమానులు ప్రజలు పెద్దఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## ముళ్ళ కంపలు తొలగింపు



నల్లమాడ, మేజర్ న్యూస్: స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం పరిసరాల చుట్టూ ఉన్న ముళ్ల కంపలు పెద్ద పెద్ద పొదలుగా మారాయి. అందులో క్రిమి కీటకా లు చేరుకుని సంచరి స్తుండడంతో ఈ విషయాన్ని స్థానిక కస్తూరిబా గాంధీ ప్రిన్సిపాల్ లక్ష్మి బుధవారం సర్పంచ్ రామావత్ భారతి చాంప్లా నాయక్ కు ముళ్లపదులు తొలగించాలని కోరారు. సర్పంచ్ స్పందించి విద్యార్థినుల సౌకర్యార్థం జెసిబి పంపించి పాఠశాల చుట్టూ వాటిని తొలగించి, పరిశుభ్రంగా ఉంచినట్లు తెలిపారు. అడిగిన వెంటనే కస్తూర్బా పాఠశాల సమస్యను పరిష్క రించిన సర్పంచుకు విద్యార్థినులు, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలియ జేశారు.

## పరిగిలో ప్రెస్‌క్లబ్ ఏర్పాటు



పరిగి మేజర్ న్యూస్:నూతనంగా పరిగి మండలంలో ఎన్నడూ లేని విధంగా గత 20 సంవత్సరాల నుంచి విలేకరులుగా ఉన్నప్పటికీ ప్రెస్ కమిటీ లేదు. పరిగి లో పనిచేస్తున్న ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియా సభ్యులు అందరూ బుధవారం సమావేశమై కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది . ఇందులో భాగంగానే ఐ న్యూస్ గిరీష్ కుమార్ ను ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగాను ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా ఎన్ టీవీ రమేష్ ఉపాధ్యక్షులుగా ఈనాడు నరసింహమూర్తి కార్యదర్శిగా ప్రజాశక్తి హరి ఉపకార్యదర్శిగా సాక్షి శ్రీనివాస ట్రెజరర్ శ్రీనివాస్ రెడ్డి ఆంధ్రప్రభ కార్యవర్గ సభ్యులుగా నవీన్( నేటి దినపత్రిక సూర్య), గిరీష్ బాబు బి ఆర్ కే న్యూస్ ప్రశాంత్ (ఆర్ టి వి), వెంకటేష్(ఆంధ్రజ్యోతి), జియావుల్లా(భారత్ న్యూస్), నవీన్( నేటి దినపత్రిక సూర్య), చాంద్ బాష(మనం)జనార్దన్ రెడ్డి(సూర్య కల్చరల్), శివ కుమార్(ఈవార్త), మహేష్(పెనుకొండ టైమ్స్) రామకృష్ణ(బాధ్యత),లను ఎన్నుకోవడం జరిగింది.

## పొలం పిలుస్తోంది కార్యక్రమం

కదిరి రూరల్, మేజర్ న్యూస్ : మండలంలోని కౌలేపల్లి గ్రామంలో బుధవారం పొలంపిస్తోంది కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ అధికారులు నిర్వ హించారు. కార్యక్రమంలో భాగంగా ఎడిఎ సనావుల్లా మాట్లా డుతూ వేరుశనగ పంటలో సమగ్ర యాజమాన్య పద్ధ తులు సమగ్ర సస్య రక్షణ పద్ధతులతో పాటు పచ్చిరొట్ట ఎరువులు, నేలల ఆరోగ్యం కాపాడు కోవడం, భూసార పరీక్షలు చేయించు కోవడం,రసాయన ఎరువుల వాడకం తగ్గించుకోవడం, మల్చింగ్ విధానం పాటించడం, జీవన ఎరువులు వినియో గించి 10 శాతం ఎరు వులను ఆదా చేయ వచ్చు, జీవన ఎరువులు వాడటం గురించి రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీహరి నాయక్, రైతు సేవా కేంద్రాల సిబ్బంది , గ్రామ రైతులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా అగుచాట్లు!

### – యూరియా కోసం రైతులు ఎదురుచూపులు – రైతు భరోసా కేంద్రాల్లో నో స్టాక్



అమడగూరు, మేజర్ న్యూస్ :రైతులే దేశానికి వెన్ను ముక చెప్పుకుంటున్న పాలకులు .. రైతులకు కనీసం ఎరువులు పంపిణీ చేయడంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైం దని పలువురు రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. మండ ల వ్యాప్తంగా 15 రెవెన్యూ గ్రామాల్లో రైతులు బోరు బావుల కింద వివిధ పంటలైన వేరుశనగ, మొక్క జొన్న, సజ్జ, రాగి, వరి, తదితరు పంటలు సావు చేశారు. పంటల సాగు కోసం రైతుల అష్ట కష్టాలు పడి పంటలు సాగు చేస్తే పంటల దిగుబడికి వేసే యూరియా, డిఏ పి తదితర మందులు రైతు భరోసా కేంద్రాల లో స్టాక్ లేకపోవడం తో రైతులు యూరి యా, డిఏపి మందుల కోసం కర్ణాటక లోని బాగేపల్లి, చింతామణి, చిక్ బాలాపూర్, చేలూరు తదితర ప్రాంతాలకు దాదాపు 50 కిలోమీటర్ల నుంచి 100 కిలోమీటర్ల వరకు వెళ్లి తెచ్చుకో వాల్సిన పరిస్థితి నెలకొంది. వంటలు బ్రతికించుకోవడానికి వందల కిలోమీటర్లు వెళ్లిన అక్కడ కొంత మంది దళారులు డిమాండ్ బట్టి అధిక రేట్లు కు విక్రయిస్తు న్నారు. రైతులు ఓ ప్రక్క పంటల సాగు కోసం పెట్టిన పెట్టు బడులు కోసం తెచ్చిన అప్పులు తీర్చలేక రైతులు ఓ ప్రక్క తీరు ఇబ్బందులు పడు తుంటే మరో ప్రక్క ఎరువుల కొరత తో రైతులు అష్ట కష్టాలు పడుతున్నారు. దాదా పు మూడు నెలలుగా రైతులు యూరియా డీఏపీ కోసం కాళ్ళు అరిగేలా రైతు భరోసా కేంద్రాల వద్దకు రైతులు క్యూ కట్టిన రైతు భరోసా కేంద్రాల వద్ద ఎరువులు నో స్టాక్ అని బోర్డులు దర్శనం ఇవ్వడంతో రైతులు దిక్కు తోచుక ప్రవేట్ ఫర్టిలైజర్స్ షాపులు వద్దకు పరుగులు తీస్తు న్నారు. ఇదే అదును గా భావించిన ఫర్టిలై జర్స్ షాప్ యజమా నులు యూరియా డిఏపి రెట్టింపు స్థాయిలో విక్రయిస్తు న్నారు. ప్రభుత్వం యూరియా 50 కేజీల బస్తా 270 ఉండగా ప్రవేట్ ఫర్టిలైజర్ షాపులు యజమా నులు రూ.400 నుంచి 500 వరకు బ్లాక్ మార్కెట్లో విక్రయిస్తు న్నారు. ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల కు ఎరువులు సరఫరా చేయకుండా ఫర్టిలైజర్ షాపులకు పెట్టింది పేరు. యూరియా బస్తాకు 500 ఇచ్చు కున్న ఫర్టిలైజర్ షాపు లు రైతును బట్టి ఎరువులు పంపిణీ చేస్తున్నారు. ఇలాగే కొనసాగితే రైతులు వేసిన పంటలు ఎలా కాపాడుకోవాలో , పంటల సాగు కోసం ప్రవేటు వ్యక్తులు వద్ద చచ్చిన అప్పులు ఎలా తీర్చలో అర్థం కాక ఇలాగే కొనసాగితే ఆత్మహత్యలే శరణ మని రైతులు తమ బాధను వ్యక్తం చేస్తు న్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా రైతుల కష్టాలను గుర్తించి రైతు భరోసా కేంద్రా లలో ఎరువులు నిల్వ ఉంచి రైతుల ఆదుకో వాలని పలువురు రైతులు కోరుతున్నారు.

## బిసలమానేపల్లిలో సీతా రామచంద్ర స్వామి విగ్రహం ప్రతిష్టాపన



లేపాక్షి ,మేజర్ న్యూస్: లేపాక్షి మండలం బిసలమానేపల్లి గ్రామంలో శ్రీ సీతా రామచంద్ర, లక్ష్మణ, ఆంజనేయ స్వామి వార్ల అష్ట బంధన నూతన విగ్రహ ప్రతిష్టాపన ధ్వజ స్తంభము, విమాన గోపుర కుంభాభిషేక మహోత్సవం బుధ వారం ఉదయం ఘనంగా నిర్వహించారు. గణపతి పూజ, గోపూజ ,యాగశాల ప్రవేశం, అఖండ దీప ప్రజ్వలన, గురు ప్రార్థన, ప్రతిష్టాపన, ప్రాయశ్చిత్త సంకల్పం, స్వస్తివాచన, వేదాశీర్వచనం, మాతృక పూజ, పంచగవ్య ఆరాధన, రక్షా బంధన, అంకు రార్పణ, షోడశస్థం భారాధన, ఆచార్య ఋత్విగ్వరణం, సర్వతోభద్ర మండల ఆరాధన, కలశ స్థాపన, ప్రధాన కుంభారాధన, యాగశా లార్చన, బింబశుద్ధి, జలాధివాసం, క్షీరా ధివాసం, అగ్ని ప్రతి ష్ఠాపన, అష్టద్రవ్య పూర్వక, మహా గణపతి, మూల మంత్ర హోమం, ఆదిత్యాది నవగ్రహ మూల మంత్ర హోమం, సాయంత్రం 6 గంటలకు వేద పారా యణం, యాగశా లార్చన జప పారాయణములు, స్వామి వారికి దాన్య పుష్ప, ఫలా, సుఖ శయ్యా దివాసము, మూర్తి హోమము, నిత్యహోమం, మహామంగళహారతి గర్తశోధన, యంత్ర స్థాపన, అష్టబంధన సమర్పణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. స్వామి వారి ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా పూజల్లో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగేంద్ర బాబు, ఎంపీటీసీ కే. భాగ్య లక్ష్మమ్మ, గ్రామస్తులు, గ్రామ పెద్దలు ఇతరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం

కొత్తచెరువు, మేజర్ న్యూస్: ప్రపంచ మానవ అక్ర మ రవాణా వ్యతిరేక దినోత్సవం సంద ర్భంగా బుధవారం కొత్తచెరువు బాలికల ఉన్నత పాఠశాలలో సమత స్వచ్ఛంద సంస్థ వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయ సమా వేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో డిఆర్డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ నరసయ్య, జిల్లా బాల ల పరిరక్షణ అధికారి మహేష్, చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ కోఆర్డినేటర్ కొండప్ప మాట్లాడుతూ ప్రస్తు తం సమాజంలో ఏఏ రూపాలలో మానవ అక్రమ రవాణా జరుగుతున్నదో తెలిపారు. రైల్వే స్టేషన్ మేనేజర్ సతీష్ రెడ్డి మాట్లాడుతూ రైలులో ప్రయాణించే సమయంలో అక్రమ రవాణా బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, అనుమానాస్పదంగా మహిళలను, పిల్లల ను తీసుకువెళుతుంటే మీరు ఆ రైలులో ఉంటే రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సిబ్బందికి ఆ పిల్లలను, అక్రమంగా తీసుకుపో తున్న వారిని అప్ప గించాలని తెలిపారు. ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని జూలై 15 వ తారీకు నుండి సమత స్వచ్ఛంద సంస్థ సత్యసాయి జిల్లాలోని అన్ని రైల్వే స్టేషన్లలో రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ స్టేషన్ మేనేజర్ల సహకారంతో రైల్వే ప్రయాణికులకు, అమ్మకం దారులకు, దుకాణదారులకు, కూలీలకు రైల్వే స్టేషన్, రైళ్లలో అనుమా నాస్పద అక్రమ రవాణా కేసులను ఎలా గుర్తించాలో, ఎవరికి రిపోర్ట్ చేయాలో పూర్తిస్థా యిలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## నరసాంభూదిలో బాబు ష్యూరిటి - మోసం గ్యారంటీ



అగలి మేజర్ న్యూస్: మండల పరిధిలోని నరసాంభూది, రామన పల్లి పంచాయతీలలో బుధవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మడకశిర సమన్వయకర్త ఈరలక్కప్ప, మాజీమంత్రి నరసేగౌడ్ అబ్జర్వర్ సాయి లీల ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష నేతలను బెదిరింపులకు గురి చేస్తూ తప్పుడు కేసులు బనాయించి వేధిస్తున్నారని దుయ్యబట్టారు. చంద్రబాబు హామీలను నెరవేర్చే వరకు వైయస్సార్ పార్టీ తన పోరాటాన్ని ఆపేది లేదని వారు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా నరసాంభూది, రామనపల్లి పంచాయతీలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఈరలక్కప్ప,మాజీ మంత్రివర్యులు నరసే గౌడ్, సాయి లీలా రెడ్డి,అంజలి, నియోజకవర్గ యూత్ వింగ్ అధ్యక్షులు కురుబ శేషాద్రి, కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్, మహేంద్ర, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ జయకుమార్, భోజే గౌడ, కెంకే ర తిమ్మరాయప్ప, రాజశేఖర్, పవన్, హనుమంతరాయ, పాండురంగప్ప, సర్పంచులు కృష్ణ, వెంకటస్వామి ముద్దరాజు, మధు, ఎంపీటీసీ సతీష్, సీకే నారాయణ,ఎస్సీ సెల్ ఈరన్న,డ్రైవర్ కృష్ణ, లింగరాజు, ఎన్.టి రంగనాథ్, మాజీ జెడ్పిటిసి శివన్న, మాజీ సింగల్ విండో చైర్మన్ జయరామప్ప. మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను

# ప్రజల్లోకి విస్తృత్తంగా తీసుకెళ్లండి..

- ఏపీ అభివృద్ధికి అన్ని విధాలా సహకారిస్తున్న ప్రధాని మోదీ..
- రాయలసీమ ప్రాంత అభివృద్దే లక్ష్యంగా బీజేపీ ముందుకెళ్లుతుంది
- అనంతపురము జిల్లాను హర్టికల్చర్ హాబ్‌గా, పర్యాట కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి
- యువతకు ఉపాధి అవకాశాలు, సబ్సిడి రుణాలు ఇప్పించే ప్రయత్నం చేస్తాం
- ప్రతి గ్రామంలో బీజేపీ జెండా ఎగరవేసేలా పనిచేయండి
- అనంతపురము జిల్లా బిజెపి విస్తృతస్తాయి కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్
- వేలాది మంది బీజేపీ శ్రేణులతో అనంతలో పెద్దఎత్తున సారధ్యం శోభాయాత్ర ర్యాలీ
- రాష్ట్ర అధ్యక్షుల పర్యటన విజయవంతంతో బీజేపీ శ్రేణుల్లో నూతనోత్సాహం

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి నాయకుడు, కార్యకర్త ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాదవ్ పిలుపునిచ్చారు. సారధ్యం పేరుతో రాష్ట్ర వ్యాప్త పర్యటనలో భాగంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాదవ్ పర్యటన బుధవారం అనంతపురము జిల్లాలో కొనసాగింది. తొలుత ఆయన నగరంలోని అశోక్ నగర్ ఉదయం 8 గంటలకు చాయ్ పేయ్ చర్చలో పాల్గొని ప్రజలతో మాట్లాడారు. అనంతరం 10 గంటలకు స్థానిక కృష్ణకళామందిర్ నుండి సప్తగిరి సర్కిల్ వరకు వేల మంది బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలసి సారధ్యం శోభాయాత్రలో పీవీఎన్ మాధవ్ పాల్గొన్నారు. ఈ ర్యాలీలో గురయ్యలు, గిరిజనులు సంప్రదాయ నృత్యలు, రాముడు, ఆంజినేయుడు, భీముడు వేషరణలు ఎంతో అకర్షణ నిలిచాయి.ర్యాలీ అనంతరం 12 గంటలకు లలితా కళాపరిషత్ సమావేశ భవనంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ అధ్యక్షతన జిల్లా విస్తృత్తస్థాయి పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పీవీఎన్ మాధవ్, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, రాయలసీమ జోనల్ ఇన్‌చార్జ్ చిత్రా శివనారాయణ, ఆధోని ఎమ్మెల్యే పార్థసారథి, బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు, అంకాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు చిరంజీవిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి, ఓలేటి రత్నమయ్య, లలిత్‌కుమర్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ మాట్లాడు తూ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం కేంద్రంలో 11 ఏళ్లు సుపరిపాలన పూర్తి చేసుకుంద న్నారు. ఇన్నెళ్ల పాలనలో ప్రపంచమే గర్వించేలా అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి బీజేపీ కార్యకర్త ప్రతి గ్రామ పంచాయతీలో మోదీ ప్రభుత్వం ద్వారానే గ్రామీణ రోడ్లకు, మరుగుదొడ్ల నిర్మాణానికి, స్వచ్ఛ భారత్ కార్యక్రమానికి, రేషన్ ద్వారా ఇస్తున్న ఉచిత బియాన్ని, కిసాన్ సమ్మేళన్, ఉపాధి హామీ పథకాలు అమలౌతున్నాయని ప్రజలకు వివరించాలని సూచించారు. ఏపి అభివృద్ధికి ప్రధాని మోదీ అన్ని విధాలా సహకారం అందిస్తున్నారని కొనియాడారు. రాయలసీమ ప్రాంత సమస్యల పరిష్కారానికి ఏవిధంగా ముందకెళ్లలా గతంలోనే బీజేపీ 26 అంశాలతో నివేదిక రూపొందించిందని, ఇందులో అనేక అంశాలు పరిష్కారమయ్యాయని, మిగిలిన వాటిని పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. అనంతపురము జిల్లాలో స్వాతంత్ర్య సమరయోధులు యర్రమల కొండప్ప, సుబ్బారావులు సేవలు ఎనలేవని, వారికి సేవలకు తగిన గుర్తింపు తీసుకువస్తామని తెలిపారు. నరేంద్ర మోదీ సహకారంతో రాయలసీమ ముఖ్యంగా అనంతపురము జిల్లా అభివృద్ధికి సహకరిస్తామ న్నారు. అనంతపురము జిల్లాకు హర్టికల్చర్ హాబ్ తీర్చిదిద్దడానికి, ఉద్యోగ అవకాశాల కోసం పరిశ్రమల స్థాపన బీజేపీ ఎంపీలు, మంత్రులతో కలసి చర్చిస్తామని తెలిపారు. అనంతపురము జిల్లాలో పురాతన కోటలైన గుత్తి, కళ్యాణదుర్గం, పెనుకొండ, రాయ దుర్గం కోటలను పర్యాట కేంద్రాలుగా తీర్చిదిద్దేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటిలకు బ్యాంకు అధికారులతో మాట్లాడి సబ్సిడి రుణాలు ఇప్పించి వారికి అభివృద్ధికి తోడ్పాటు అందించే చర్యలు చేపడతామన్నారు. నరేంద్ర మోదీ ప్రవేశపెడుతున్న ప్రతి కేంద్ర సంక్షేమ పథకాలను బీజేపీ కార్యాలయాల ద్వారానే పొందిన ధరఖాస్తులు అందచేసిన యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేలా వ్యవస్థను తీసుకుస్తున్నామని తెలిపారు. నరేంద్ర మోదీ పాలనలో చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను బీజేపీ నాయకులు, కార్యకర్తలు ధైర్యంగా ప్రజల్లోకి తీసుకెళ్లి.. ప్రతి గ్రామ పంచాయితీలోనూ పార్టీ జెండా ఎగరవేసే విధంగా పనిచేయాలని సూచించారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు కొనకండ్ల రాజేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని.. బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఎంతో ఆశపడితే... నేడు ఒక్క పని జరగడం లేదని ఆవేదన పార్టీ కార్యకర్తల్లో ఉందన్నారు. ఎవరూ ఆధైర్యపడవద్దని.. నరేంద్ర మోదీ, బీజేపీ జాతీయ అధ్యక్షులు జెపీ నడ్డా, రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ నేతృత్యంలో పార్టీ స్వతంతంగ్రా బలమైన పార్టీగా ఎదిగేలా కార్యకర్తలందరూ ధైర్యంగా పనిచే స్థానిక సంస్థల్లో సత్తా చాటుదామని పిలుపునిచ్చారు. సీనియర్ నాయకులు మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాదవ్ అనంతపురము జిల్లా అల్లుడు అని, ఆయనకు దేశభక్తి, జాతీయభావం ఎక్కువ అని, విద్యార్థి దశ నుంచే ఎంతో చురుగ్గా పనిచేశారని, ఆయన తండ్రి కూడా బీజేపీ బలోపేతానికి ఎన్నో సేవలు అందించారని కొనియాడారు. మాధవ్ నాయకత్వంలో రాష్ట్రంలో బీజేపీ బలమైన శక్తి 2029 ఎన్నికల్లో సత్తా చాటుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.


రాష్ట్ర అధ్యక్షులు మాధవ్‌కు గొర్రె పిల్లని బహుకరిస్తున్న కురుబలు


నగరంలో వేల మందితో సాగుతున్న బీజేపీ సారథ్యం శోభాయాత్ర ర్యాలీ

అనంతలో బీజేపీ సారథ్యం శోభాయాత్ర ర్యాలీ విజయవంతంతో బీజేపీ శ్రేణుల్లో నూతనోత్సాహం రాష్ట్ర వ్యాప్తంగా సారథ్యం పేరుతో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ జిల్లాల పర్యటనలో బుధవారం అనంతపురము జిల్లా కేంద్రంలో సోమవారం పెద్ద ఎత్తున వేల మంది శోయాత్ర ర్యాలీ విజయవంతం ముగిసింది.

రెండు రోజుల నుంచి నగరం కాషాయమమైంది. ఎటు చూసినా బీజేపీ జెండాలు, ఫ్లెక్సీలు దర్శనమిచ్చాయి. రాష్ట్ర అధ్యక్షుల పర్యటన బీజేపీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నింపింది. జిల్లాలో పార్టీ బలోపేతంపై రాజకీయ వర్గాల్లో చర్చగా మారింది.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణదుర్గం, శెట్టూరు, కుందుర్పి,
కంబదూరు, విడపనకల్లు, వజ్రకరూరు

## లేపాక్షి నవోదయలో సైన్స్ ఎగ్జిబిషన్ విజయవంతం



లేపాక్షి, మేజర్ న్యూస్: లేపాక్షి పిఎం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయలో రెండు రోజు లుగా జరిగిన బీజాపూర్ క్లస్టర్ కింద 18 నవోదయ విద్యాల యాల సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమం విజయవంత మైందని బుధవారం లేపాక్షి నవోదయ ప్రిన్సిపాల్ నాగరాజు నేటి సూర్య దినపత్రి కకు ఇచ్చిన ఇంట ర్వ్యూలో తెలిపారు. అదే విధంగా ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించే బాధ్యత లేపాక్షి నవోదయ విద్యాలయ కు లభిం చడం ఆనందంగా ఉందని చెప్పారు. ఈ సైన్స్ ఎగ్జిబిషన్ కు ఆంధ్రప్రదేశ్ నుంచి చిత్తూరు, నెల్లూరు, కడప, కర్నూ లు జిల్లాల నవోదయ విద్యాలయాలు, కర్నాటక రాష్ట్రం బెంగుళూరు అర్బన్, బెంగుళూరు రూరల్, బళ్ళారి, బీదర్, గడగ్ ,కొప్పల్కాలబుర్గి -1, కాల బుర్గి-2 , విజయనగర,దావనగిరి, యాదగిరి, రాయచూరు,విజయ నగర-2 నవోదయ విద్యాల యాలనుండి ఒక్కొక్క నవోదయ విద్యాలయ నుంచి 7 గురు విద్యార్థులు వారు తయారు చేసిన ఎగ్జిబిషన్ లతో క్లస్టర్ స్థాయి ఎగ్జిబిషన్ లో ప్రదర్శించారు. ఈ ఎగ్జి బిషన్ ను ముఖ్య అతిథిగా శ్రీ సూర్య ప్రకాష్ రావు, అసిస్టెంట్ కమీషనర్ నవోదయ విద్యాలయ సమితి హైదరాబాద్ రీజియన్ నుండి వచ్చారు.మొదటి రోజు ఆయన చేతుల మీదుగా ఎగ్జిబిషన్ కార్యక్రమం ప్రారంభోత్సవం జరిగింది. రెండవ రోజు ముగింపు కార్యక్రమం లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఓవరాల్ చాంపియన్షిప్ బెంగళూరు అర్బన్ నవోదయ విద్యాలయ విద్యార్థులు ప్రదర్శిం చిన ట్రాన్స్ పోర్ట్ అండ్ కమ్యూనికేషన్ అనే దానికి లభించిందని ప్రిన్సిపాల్ నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు.




## కలగల్ల గ్రామంలో ''పొలం పిలుస్తుంది'' కార్యక్రమం..

### మండల వ్యవసాయ అధికారి శుభకర్..

కూడేరు మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కలగల్ల గ్రామంలో బుధవారం పొలం పిలుస్తుందికార్యక్రమం రైతులతో సమావేశం నిర్వహించబడింది. అనంతరం,రైతులు, వ్యవసాయ అధికారులతో కలిసి ఆముదం పంట పొలాలనుసందర్శన జరగింది. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణాధికారులు, ఎంపీఈవో, గ్రామ రైతులు పాల్గొన్నారు.ద

## విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలి.

### ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు



మడకశిర మేజర్ న్యూస్: సమాజంలో వ్యక్తికి విలువ, గౌరవాన్ని పెంచే శక్తి కేవలం చదువుకు మాత్రమే ఉందని ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు తెలిపారు. స్థానిక పట్టణంలోని ప్రభుత్వ జిల్లాపరిషత్ బాలికోన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన స్కూలు కమిటీ సమావేశానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కాసేపు సరదాగా ముచ్చటించి పాఠశాలలో వారికి అందుతున్న మౌలిక సదుపాయాలు, వసతులు అదేవిధంగా మధ్యాహ్న భోజనం పై ఎమ్మెల్యే ఆరా తీశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు తెచ్చిందని, భవిష్యత్తులో మరిన్ని మార్పులు తీసుకొచ్చి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారన్నారు.గత వైసీపీ పాలనలో జగన్మోహన్ రెడ్డి విద్యారంగాన్ని పూర్తిగా భ్రష్టు పట్టించారన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్రంలో విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తేవడంతో ఈ సంవత్సరం ఇంటర్, పదోతరగతిలో అద్భుతమైన ఫలితాలు సాధించామన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు నాణ్యమైన మౌలిక సదుపాయాలు కూడా అందించేందుకు కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన యూనిఫాం, పుస్తకాలు, స్కూలు బ్యాగు, బూట్లు, సాక్సులు పంపిణీ చేసిందన్నారు. మధ్యాహ్న భోజనం పథకంలో అమలు చేసే మెనూను కూడా మెరుగుపర్చారన్నారు. విద్యార్థులందరూ ప్రభుత్వం అందించే సదుపాయాలన్నింటినీ ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకుని, బాధ్యతగా చదువుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. . ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, సినీ నటులు రఘు, టీడీపీ రాష్ట్రకార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి, మడకశిర మున్సిపల్ చైర్మన్ నరసింహరాజు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సై రవికుమార్‌ను సన్మానించిన ఎంపీపీ, మండల కన్వీనర్



గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ నందు బుధవారం నూతనంగా బాధ్య తలు చేపట్టిన ఎస్.ఐ రవి కుమార్ ను ఎంపీపీ గజ్జల సోముశేఖర్ రెడ్డి, కన్వీనర్ సీఎం కొండ య్య, తెదేపా నాయ కులు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్.ఐ రవి కుమార్ కి పూల మాలలు వేసి, దృశ్యా లువల కప్పి ఘనంగా సత్కరించారు.అనంతరం ఎస్ఐ రవికుమార్ మాట్లాడుతూ మండ లంలో ఎటువంటి అసాంఘిక కార్యక్ర మాలు జరగకుండా, ప్రజలకు నిరంతరం అందుబాటు లో ఉంటూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్య క్షుడు వెంకటర మణారెడ్డి, మండల క్లస్టర్ ఇంచార్జ్ ప్రసాద్, సర్పంచ్ రహమ తుల్లా, వైస్ ఎంపీపీ భారతి ప్రతాపరెడ్డి, ఉప సర్పంచ్ లక్ష్మి నరసారెడ్డి, సూర్య శేఖర్ రెడ్డి, అక్రమ్ భాష, బోర్ వెల్స్ రవి, మాజీ కోఆప్షన్ సికిం దర్, స్కూల్ కమిటీ చైర్మన్ రెడ్డి నాయక్, గంగాధర్ ,జీనులకుంట బావ తదితరులు పాల్గొన్నారు.

### బెలుగుప్ప మండలాన్ని స్వచ్ఛ మండలంగా

# తీర్చేందుకు సహాయం అందిస్తాం

### చెత్తతో సంపద సృష్టించి ఆదాయం సమకూర్చే విధంగా చర్యలు తీసుకుంటాం

### సుజలాన్ కంపెనీ, సహస్ ప్రాజెక్ట్ అధికారులు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండలంలోని బెలుగుప్ప, తగ్గుపర్తి గ్రామాలను స్వర్ణాంధ్ర స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ఈ రెండు గ్రామాలను మూడు సంవత్సరాల లోపు స్వచ్ఛతలోను, చెత్తతో సంపద సృష్టించి ఆదాయం పెంచి మండలం అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని సుజలాన్, సాహస కంపెనీ అధికారులు తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీపీ పెద్దన్న అధ్యక్షతన, సర్పంచ్ సాలి బాయి ఆధ్వర్యంలో యుఓ ఆర్ డి శివరంజని, టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఉపాధ్యక్షులు పెద్ద తిప్పయ్య, సర్పంచ్ రామ్మోహన్ పాల్గొని కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుజలాన్ కంపెనీ స్టేట్ అధికారి జి. రామకృష్ణ, సాహస ప్రాజెక్టు మేనేజర్ నగేష్ ఎల్ వీర మోహన్, గిరిబాబుపాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్వర్ణాంధ్ర స్వచ్ఛభారత్ కార్యక్రమంలో గ్రామాల అభివృద్ధిలో భాగంగా మొదటి దశగా బెలుగుప్ప, తగ్గుపర్తి గ్రామాలను స్వచ్ఛత వైపు మళ్లించే దిశగా మేము చర్యలు తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమం బుధవారం నుండి ప్రారంభిస్తున్నారు. ఈ గ్రామాలను అభివృద్ధిలోను స్వచ్ఛతను అభివృద్ధి బాట పట్టే విధంగా గ్రామంలోని పంచాయతీ అధికారులు, ప్రాజెక్టు సభ్యులు పాల్గొని ప్రతి ఇంటిని సర్వే చేసి స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రలోని అంశాలను తెలిపి వాటిని అమలు పరిచే విధంగా వారికి అవగాహన కల్పించి తడి చెత్త, పొడి చెత్త వేరుగా చేసి ఆ చెత్తతోనే సంపద సృష్టించే విధంగా వారికి అవగాహన కల్పిస్తామన్నారు. కర్ణాటక రాష్ట్రంలో చెత్తతో సంపద సృష్టిస్తున్నారని, మనం కూడా చెత్తతో సంపద ఎందుకు సృష్టించకూడదన్నారు. ఈ కార్యక్రమం మూడు సంవత్సరాలు పాటు ఉంటుందని ఈ కార్యక్రమానికి సుజలన్ కంపెనీ సహాయ సహకారాలు అందిస్తుందని, అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో స్కిల్ డెవలప్మెంట్ స్కీం కింద 12,000 మంది డిప్లమో చదివిన నిరుద్యోగులకు సుజలాన్ కంపెనీ ఆధ్వర్యంలో వారికి సంవత్సరం ట్రైనింగ్ ఇప్పించి స్కిల్ డెవలప్మెంట్ చేసి (కియా, సుజలాన్, సోలార్) వివిధ కంపెనీలో ఉద్యోగాలు వచ్చే విధంగా విద్యాశాఖ మంత్రి లోకేష్ మా కంపెనీతో మాట్లాడడం జరిగిందని ఈ ప్రాజెక్టును త్వరలోనే ప్రారంభమవుతుందన్నారు. అదేవిధంగా బెలుగుప్ప గ్రామంలో మహిళలు బస్టాండ్ లో టాయిలెట్లు (బాత్రూంలు) లేక మహిళలు ఇబ్బంది పడుతున్నారని, వీటిని నిర్మించాలని టిడిపి నాయకులు అడగడం జరిగిందని నిర్మించడానికి కూడా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. అనంతరం అధికారులు, నాయకులు ఈ కార్యక్రమం సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఆశా వర్కర్లు, గ్రామ స్వచ్ఛభారత్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# చకచక కదులుతున్న మార్కెట్ యార్డ్ పనులు

### స్పందిస్తున్న మార్కెట్ యార్డ్ చైర్మన్ సభ్యులు



కనేకల్, మేజర్ న్యూస్ : చాలాకాలంగా మార్కెట్ యార్డ్ నిర్మాణం మరియు దారి ఆగిపోవడంతో కూటం ప్రభుత్వం వచ్చాక రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత రెడ్డి మరియు డైరెక్టర్ చాంద్ భాష చొరవతో మార్కెట్ యార్డ్ పనులు చక చక జరుగుతున్నాయి. రహదారి లేక వృధాగా పడిపోయిన మార్కెట్ యార్డ్ : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తెలుగుదేశం నాయకులు మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత్ రెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చాంద్ బాషా, మార్కెట్ యార్డ్ పాలక కార్యదర్శి సిబ్బంది మరియు అధికారులు అందరూ కలిసి మార్కెట్ యార్డ్ దారి కోసం సతమతమవుతుండగా ఆ చోట పూర్తిగా ముళ్ళ కంపలతో నిండి ఉన్నది, ఆ చోటును చూసి ఏమీ చేయలేక ఇదివరకు ప్రభుత్వం అలాగే వదిలేసింది. తెలుగుదేశం నాయకులు మార్కెట్ యార్డ్ దారి కోసం అన్వేషించి చివరకు అధికారులతో సంభాషించి మార్కెట్ యార్డ్ సిబ్బంది వారు దాని ఏర్పాటు కోసం జెసిబిని పిలిపించి అక్కడ దారికి అడ్డంగా ఉన్న ముళ్ళకంపలను తొలగిస్తుండగా ఒక వ్యక్తి ఆ స్థలం తనదని ఆ ప్లాట్ లో పెన్షన్ వేశారు అని, అతని స్థలంలో రావడానికి ఎవరికి హక్కు లేదని చెప్పారు. దానితో అధికారులు, నాయకులు కొద్దిసేపు సంభాషించగా అనంతరం నాయకులు ఎమ్మార్వో డిపార్ట్మెంట్ను, పంచాయతీ సిబ్బందిని పిలిపించి ఆ స్థలం ఈ పెన్షన్ వేసిన స్థలం గురించి ఆరా తీయగా అధికారులు, నాయకులు అందరు కలిసి ఆ స్థలం పైన ఉన్న వారి స్థలం ప్లాన్ ఎవిడెన్స్ గురించి తెలుసుకోగా మరియు అక్కడ ఉన్న ఇంకా కొంతమంది దగ్గర స్థలాలు మరియు వారి దగ్గర ఎవిడెన్స్ పూర్తి వివరాలు తెలుసుకొని సంభాషించి పూర్తి సహకారంతో అధికారులు వారి దగ్గర మాట్లాడి ఆ దారి పైన నిగ్గుతేల్చాలని, మార్కెట్ యార్డ్ కు దారి ఏర్పాటు చేయాలని, తొందరలోనే ఈ దారి పైన పూర్తి సమాచారం కావాలని మార్కెట్ యాడ్ దారికి సుగమనం చేయాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత్ రెడ్డి, తెలుగుదేశం క్లస్టర్ ఆనందరాజులు, మండల కన్వీనర్ లాలేప్ప, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చాంద్ బాషా, బిటి రమేష్, కవిటి మాబు మరియు వీఆర్ఓ పవన్ కుమార్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి సమావేశానికి భారీగా తరలిన కూడేరు భాజపా నాయకులు...



కూడేరు మేజర్ న్యూస్: : ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండల పరిధిలోని భారతీయ జనతా పార్టీ కూడేరు మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం అనంతపురం లలితకళ పరిషత్,యందు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నూతన అధ్యక్షులు పివిఎన్ మాధవ్ భాజాప సారథి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేయడంతో, అనంతపురం జిల్లా బిజెపి అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ ఆదేశాల మేరకు బుధవారం భారీగా మండల వ్యాప్తంగా భాజపా కార్యకర్తలు నాయకులు తరలి వెళ్లారు. బిజెపి మండల అధ్యక్షులు నాగరాజు, మాజీ మండల అధ్యక్షులు శివరంపేట ఆంజనేయులు,కిషన్ మోర్చా మండల అధ్యక్షులు కె మలోబులు, సీనియర్ నాయకులు నారాయణపురం రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి సుధాకర్ బాబు,కొర్రకోడు వాల్మీకి గోపాల్, కొర్ర కోడు రామాంజనేయులు, వీరా ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా 14 గ్రామపంచాయతీల్లో నుండి దాదాపు వందల సంఖ్యలో భారీ వాహనాలలో సారథి కార్యక్రమా నికి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి బయలుదేరిన ముఖ్య నాయకు లు అంతర గంగా రామాంజ నేయులు, విశ్వనాథ, రాము, బిజెపి మండల ఉపాధ్యక్షుడు బొంబాయి ఓబులేష్, మండల కోశాధికారి ఎం శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు చిన్న నాగేంద్ర, అరకూరు గంగన్న,గడ్డం రామాంజనేయులు మండల సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున సమావేశానికి తరలి వెళ్లారు.. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ ఉరవకొండ నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల కార్యకర్తలను నాయకులను రాష్ట్ర నూతన భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు టీవీఎన్ మాధవను నాయకులందరికీ పరిచయం చేయించారు. ఈ సందర్భంగా పార్టీని గ్రామస్థాయి నుండి ప్రతిష్ట చేయవలెనని రాష్ట్ర అధ్యక్షులు వారు కార్యకర్తలకు సూచించారు..

# నేటి నుంచి సిపిఐ జిల్లా మహాసభలు

## - పట్టణమంతా ఎర్రజెండాలతో రెపరెపలు

## - భారీగా తరలివస్తున్న సిపిఐ శ్రేణులు




ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్: ధర్మవరం పట్టణంలోనీ పోతుకుంట రోడ్డు నందు ఎన్ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్ నందు గురువారం నుంచి రెండు రోజులపాటు సిపిఐ సత్యసాయి జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నట్లు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు పేర్కొన్నారు. గురువారం. మధ్యాహ్నం 2:30 గంటలకు శివానగర్ శివాలయం నుండి ర్యాలీగా బయలుదేరి తేరుబజార్, అంజుమాన్ సర్కిల్, కళాజ్యోతి సర్కిల్, కాలేజ్ సర్కిల్ మీదుగా ఎన్టీఆర్ సర్కిల్ చేరుకొని మధ్యాహ్నం 4 గంటలకు అక్కడే భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ భారీ బహిరంగ సభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి. జగదీష్, రామచంద్రయ్య,తో పాటు పలువురు రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు ప్రజా సంఘాల నాయకులు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా నలుమూలల నుంచి సిపిఐ కామ్రేడ్లు తరలివస్తున్నందున ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# రోడ్డు ప్రమాదంలో బీజేపీ నాయకుడికి తీవ్ర గాయాలు

## - పరామర్శించిన హరీష్ బాబు



బత్తలపల్లి మేజర్ న్యూస్: బత్తలపల్లి మండలానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు కావేటి మల్లికార్జున బుధ వారం రోజు రోడ్డు ప్రమాదంలో గాయ పడ్డారు. ధర్మవరం ఎన్డీఏ కార్యాలయానికి ద్విచక్ర వాహనంపై వస్తున్న సమయంలో, మార్కెట్ యార్డు సమీపం లో వాహనం అదుపుతప్పి పడిపోయిన ఘటనలో తలకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాద విషయం తెలుసుకున్న వెంటనే మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని మల్లికార్జున ని పరామర్శించారు. మల్లికార్జున ప్రమాదంపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాం. అవసరమైతే మెరుగైన చికిత్స కోసం ఇతర ఆసుపత్రికి తరలించే ఏర్పాట్లు చేస్తాం అని పేర్కొన్నారు.

# మెడికల్ క్యాంపుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేకు వినతి



శింగనమల,మేజర్ న్యూస్ : బిజేపి శింగనమల నియోజకవర్గ అసెంబ్లీ కో కన్వీనర్ కుందూ శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు మెడికల్ క్యాంపులు ఎర్పాటు చేయాలని ఎమ్మెల్యే బండారు శ్రావణీ శ్రీకి వినతి పత్రం అందించడం జరిగింది.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాలోని కెజిబివి పాఠశాలలు, మోడల్ స్కూల్స్, ఎస్సీ, బీసీ హాస్టల్లో ఉన్నటువంటి విద్యార్థులకు ప్రతి మూడు నెలలకు ఓసారి ఆరోగ్య పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.పాఠశాలలో,వసతి గృహాలలో విద్యార్థులకు ఏటువంటి సమస్యలు రాకుండా చూడాలని ముఖ్యంగా తాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు రాము,రామిరెడ్డి, నరసింహారెడ్డి,రాజశేఖర్ రెడ్డి,సంజీవరెడ్డి, కృష్ణ మోహన్,ఎంవి సుబ్బయ్య,జంగం అయ్యప్ప ,ఈశ్వరయ్య,రమేష్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ కాలనీలో దేవాలయానికి పట్టా మంజూరు చేయండి

## - మంత్రి సవితమ్మకు వినతిపత్రం అందజేసిన రామాలయం ట్రస్ట్ కమిటీ

గోరంట్ల, మేజర్ న్యూస్ : గోరంట్ల పట్టణం రాజీవ్ కాలనీలో రామాలయ దేవాలయం నిర్మించడానికి కేటాయించి స్థలానికి పట్టా మంజూరు చేయించాలని మంత్రి సవితమ్మకు రాజీవ్ కాలనీవాసులు వినతిపత్రం ఇచ్చారు. గత 20సంవత్సరాల నుండి దేవాలయం కట్టడానికి గ్రామస్తులు 16సెంట్లు భూమిని గుడికి ఇవ్వడం జరిగిందని శ్రీ రామాలయ దేవస్థానం ట్రస్ట్ సభ్యులు దేవాలయం పేరు మీద రిజిస్టర్ చేయించారు. సర్వేనెంబర్ 282 బార్ 19 విస్తీర్ణంలో 16 సీట్లు భూమిని దేవాలయానికి పట్టా ఇవ్వాలని శ్రీరామ దేవాలయం ట్రస్ట్ రాజీవ్ కాలనీవాసులు మంత్రి కీ సవితమ్మకు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ భూమిలో దేవాలయం నిర్మించడానికి గ్రామస్తులందరూ కలిసికట్టుగా ఉండి ఆలయ నిర్మాణానికి నిర్ణయించామని మంత్రికి తెలిపారు. శ్రీ రామాలయం ట్రస్ట్ చైర్మన్ మునిస్వామి, వైస్ చైర్మన్ రమణప్ప, ట్రెజరర్ ఆదిమూర్తి, సెక్రటరీ అంజి, మనోహర్, ఆలయ కమిటీ సభ్యులు రాజీవ్ కాలనీవాసులు పాల్గొన్నారు.

# అధ్యక్ష పర్యటనకు కార్యకర్తలు సన్నద్ధం

## - పివిఎన్ మాధవ్ జిల్లాపర్యటనను విజయవంతం చేయడానికి ఏర్పాట్లు ప్రారంభం

**తాడిమర్రి, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ బీజేపీ నూతన రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులైన పివిఎన్ మాధవ్ ఈ నెల 31వ తేదీన శ్రీ సత్యసాయి జిల్లాకు తొలిసారి పర్యటించనున్న నేపథ్యంలో, ఈ పర్యటనను ఘనంగా, విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లాలో బీజేపీ శ్రేణులు సన్నద్ధమవుతున్నాయి. ఈ క్రమంలో రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు, తాడిమర్రి మండల కేంద్రాలలో ప్రత్యేక ప్రణాళికా సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశానికి మండల అధ్యక్షులు దేవర రాము, అధ్యక్షత వహించారు. ఈ సమావేశాల్లో పివిఎన్ మాధవ్ పర్యటనను పురస్కరించుకుని నిర్వహించాల్సిన స్వాగత కార్యక్రమాలు, ర్యాలీలు, కార్యకర్తల సమీకరణ, భద్రతా ఏర్పాట్లు, వాహన సదుపాయాలు, స్థానిక నాయకత్వంతో సమన్వయ అంశాలపై సమగ్రంగా చర్చించారు . ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు మాట్లాడుతూ.. పివిఎన్ మాధవ్ ఆంధ్రప్రదేశ్ బీజేపీకి నాయకత్వం వహిస్తున్న మొదటి పర్యటన ఇదే. ఆయన వ్యక్తిత్వం అహంకారరహితంగా, స్థిరమైన ఆలోచనలతో కూడినది. విద్యార్థి ఉద్యమం నుండి ప్రారంభమై లో ఉన్నత స్థాయి నిర్వాహక అనుభవంతో పార్టీకి అంకితంగా పని చేసిన నేత. ఆయన తండ్రి పోకాల చలపతి రావు కూడా బీజేపీ ఆవిర్భావ సమయంలో రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహించిన ఘనత కలిగినవారు. ఈ కుటుంబానికి పార్టీ పట్ల గాఢమైన అనుబంధం ఉంది. పార్టీకి తక్కువ



వనరులతో కూడిన సమయంలోనూ ప్రజలకు అందుబాటులో ఉండేలా పనిచేసిన నాయకుడు పివిఎన్ మాధవ్. ఇవాళ ఆయన రాష్ట్రానికి నాయకత్వం వహిస్తున్న తరుణంలో, మన జిల్లా కార్యకర్తల శక్తిని, క్రమశిక్షణను ప్రత్యక్షంగా చూస్తారు. ప్రతి కార్యకర్త బాధ్యతగా వ్యవహరిస్తే, ఈ పర్యటన బీజేపీ బలోపేతానికి మార్గదర్శకంగా నిలుస్తుంది. స్థానిక సమస్యలపై రాష్ట్ర స్థాయిలో దృష్టిపెట్టేలా మాధవ్ ఈ పర్యటనను మలచుకోవాలి అని అన్నారు. అలాగే, ఈ పర్యటన ప్రజలతో బంధాన్ని బలపరచడమే కాకుండా, భవిష్యత్తులో బీజేపీ అధికారానికి మార్గం వేసే వినూత్న కార్యాచరణలకు ఆరంభం అవుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులేష్, జిల్లా కార్యదర్శిలు పోతులయ్య, మండల ప్రధాన కార్యదర్శి ఆనంద్, వైస్ ఎంపీపీ కృష్ణం నాయుడు, గోనుగుంట్ల వెంకట్ నాయుడు, గోవిందు గంగులప్ప, తదితరులు పాల్గొన్నారు.

# పేదరికం లేని సమాజాన్ని ఏర్పాటు చేసేందుకే పి4 ఉద్దేశమే

## - పి 4 కార్యక్రమంలో జిల్లాలోనే గోరంట్ల మొదటి స్థానంలో నిలవాలి

## - ఆర్థికంగా స్థిరపడిన ప్రతి ఒక్కరూ పి4 కార్యక్రమంలో భాగస్వాములు కావాలని మంత్రి సవితమ్మ పిలుపు

గోరంట్ల, మేజర్ న్యూస్ : దేశంలోనే ఏ ముఖ్యమంత్రి ప్రారంభించని విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పి4 కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రారంభించారని రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ అన్నారు. పట్టణంలోని ఎస్ ఎల్ ఎన్ ఫంక్షన్ హాల్ నందు ఎంపీడీవో నరేంద్ర అధ్యక్షతన పి-4 అసెస్మెంట్ సర్వే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనతో, పేదరికం లేని సమాజాన్ని ఏర్పాటు చేసే ఉద్దేశంతోనే రాష్ట్ర ప్రభుత్వం పి4 (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ భాగస్వామ్యం) కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు. అట్టడుగున కుటుంబాలను పైకి తీసుకురావడం పి4 ప్రధాన లక్ష్యమని మంత్రి సవితమ్మ తెలిపారు. గోరంట్ల మండల కేంద్రంలో మంత్రి సవిత అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. గోరంట్ల మండలం కు చెందిన పలువురు నాయకులు వ్యాపారస్తులు నిరుపేద కుటుంబాలను దత్తత తీసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ కొంతమంది పేదలకు ప్రభుత్వ పథకాలు అందుతున్నప్పటికీ కొన్ని ఆర్థిక సమస్యలతో ఇబ్బందులు పడుతున్న తరుణంలో పేదరిక నిర్మూలన ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పి4 కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. మండలంలో ఆర్థికంగా స్థిరపడిన ప్రతి ఒక్కరూ విదేశాలలో ఉండే ఎన్నారైలు పి4 కార్యక్రమంలో భాగస్వామ్యులు కావాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా భాగస్వాములైన నాయకులను మంత్రి సవిత అభినందించారు. ఈ




కార్యక్రమంలో ఆర్డీవో సువర్ణ, డీఎస్పీ నర్సింగప్ప, డీపీఓ సమత, ఎంపీడీవో నరేంద్ర, తహసిల్దార్ మారుతి, మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి, సర్పంచ్ సరోజ నాగేనాయక్ మాజీ కన్వీనర్ సోమశేఖర్, ఉత్తమ రెడ్డి, మాజీ సర్పంచ్ నరేష్ కుమార్, నిమ్మల శ్రీధర్, పచ్చ అశోక్, సుబ్బారెడ్డి, మాజీ ఎంపీపీ నిమ్మల విద్య ధరణి, గిరిధర్ గౌడ్, షేక్ అజ్మతుల్లా, నాగే నాయక్, భాస్కర్ రెడ్డి, చైర్ పర్సన్ చందమూరి గోపాల్ రెడ్డి, బెల్లాల చెరువు చంద్ర, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ దేవరకొండ ఉమా శంకర్, మనోహర్, మూర్తి, శ్రీనివాసులు, జనసేన సంతోష్, సురేష్, మల్లపల్లి మహమ్మద్, నాగరాజు, సోమశేఖర్, కన్నారెడ్డి, మహేంద్ర, తిరుపాల్, బోరెవెల్ మూర్తి, జనార్ధన్ రెడ్డితో పాటు నాయకులు, కార్యకర్తలు పలువురు వ్యాపారస్తులు పాల్గొన్నారు. మండలంలో 1609 బంగారు కుటుంబాలను గుర్తించడం జరిగిందన్నారు. వాటిలో 872 కుటుంబాలు సిద్ధంగా ఉన్నాయని ఎంపీడీవో నరేంద్ర వెల్లడించారు.

# ఆశ వర్కర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్: ఆశ వర్కర్ల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, పీహెచ్సీల లో నెలకొన్న సమస్యలను తీర్చాలని డిమాండ్ చేస్తూ బుధవారం సత్యసాయి జిల్లా డి ఎం అండ్ హెచ్ ఓ ఫిరోజ్ బేగం కు తన కార్యాలయం ముందు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశా వర్కర్లకు తమ పరిధిలో లేని పనులను చేయిస్తున్నారని, సొంత మొబైల్ ను వినియోగించి ప్రభుత్వ యాప్ల ద్వారా పనులు చేయాలని సూచిస్తున్నారని, లెప్రసీ, ఎన్సీడీ సిడి సర్వేలు చేయించరాదని, విలేజ్ హెల్త్ క్లినిక్లలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు కూర్చోబెట్టరాదని, గుండుమల, పాముదుర్తి పీహెచ్సీలలో పెండింగ్లో ఉన్న గౌరవ వేతనాలు వెంటనే అందజేయాలని కోరారు. ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి జిల్లా ఆశా వర్కర్ల జిల్లా కోఆర్డినేటర్ త్రిలోక్నాథ్, ఆశ వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షులు త్రివేణి, కార్యదర్శి సౌభాగ్య, గౌరవ అధ్యక్షులు సాంబశివ, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా మహాసభలు విజయవంతం చేయండి... సిపిఐ నాయకులు

లేపాక్షి, మేజర్ న్యూస్: లేపాక్షి మండల కేంద్రం లోని సిపిఐ కాలనీలో ఈనెల 31 ఆగస్టు 1 నా ధర్మ వరంలో జరిగే జిల్లా మహాసభలను విజయవం తం చేయాలని బుధవారం సిపిఐ మండల కార్యదర్శి గౌతం కుమార్ ఆధ్వర్యంలో పోస్టర్లు ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే సిపిఐ మహాసభలలో ప్రతి ఒక్కరూ పాల్గొని పెద్ద ఎత్తున విజయ వంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సవిత, గుల్జార్,రోజా, వెంక టేష్, ఫర్హానా పాల్గొన్నారు.






## తల్లిదండ్రులను నిరాదరణకు గురి చేస్తే చర్యలు తప్పవు

**– ఆర్డీవో స్థాయిలో ట్రిబ్యునల్... – జిల్లా రెవెన్యూ అధికారి మలోలా ..**

అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ : జిల్లా కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ లో డిఆర్ఓ మాలోలా మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో తల్లిదండ్రులు మరియు వయోవృద్ధుల సంక్షేమం చట్టం - 2007 మరియు తల్లిదండ్రుల పోషణ సంరక్షణ నియమావళి 2011 పై జిల్లా సీనియర్ సిటిజెన్లు మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలోజిల్లాఅధికారులకు చట్టంపై అవగాహన మరియు చట్టం అమలుపై దిశా నిర్దేశం చేయడం కోసం ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాల్లో తల్లిదండ్రులను, పెద్దలను గౌరవించడం వారిని కంటికి రెప్పలా చూసుకోవడం నేర్పుతాయని తెలిపారు. కానీ నేటి సమాజంలో దురదృష్టవశాత్తు మారుతున్న కాలంతో పాటు కొన్ని కుటుంబాల్లో నైతిక విలువలు సైతం మరుగునపడి వృద్ధులు నిర్లక్ష్యానికి ,అగౌరవము తో నిరాదరణకు గురవుతున్నట్లు తెలిపారు. ఇలాంటి దుస్థితిని నివారించడానికి ఈ చట్టం రూపొందించబడిందని తెలియజేశారు. పిల్లలు తమ తల్లిదండ్రులను దైవంతో సమానంగా చూడాల్సిన అవసరం ఉందన్నారు. అనేక కష్టాలను ఇబ్బందులను ఎదుర్కొంటూ తల్లిదండ్రులు తమ పిల్లలను పోషించి ఏ స్వార్థం లేకుండా వారిని పెంచి సమాజంలో గౌరవప్రదంగా ఉండేందుకు తమ జీవితాలను త్యాగం చేసినట్లుగుర్తుంచుకోవాలన్నారు. సరైన అవగాహన రాహిత్యం లేక కొంతమంది పిల్లలు తమ తల్లిదండ్రులను సరిగా చూసుకోకపోవడం బాధాకరమైన విషయం అన్నారు. జిల్లా ప్రభుత్వ యంత్రాంగంలో అనేక సందర్భాల్లో ఎక్కువగా వృద్ధులైన తల్లిదండ్రులు తమ పిల్లలనుండిరక్షణకల్పించాలని, వేధింపుల నుండి కాపాడాలని ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. అలాగే కోర్టు ఉత్తర్వులు పోలీసు కేసుల నమోదు లాంటివి ఫిర్యాదులలో పేర్కొంటున్నారని తెలిపారు. కేవలంఆస్తులురాయించుకునేంతవరకు బాగానే ఉండి ఆ తర్వాత తమ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనితల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు డిఆర్ఓ పేర్కొన్నారు.

పిల్లలు తమ తల్లిదండ్రుల పట్ల చూపే ప్రేమ అనురాగాలే భవిష్యత్తు రోజుల్లో మీ పిల్లల నుంచి మీకు వస్తాయన్న విషయాన్ని మరవకూడదని తెలిపారు. తల్లిదండ్రులు వృద్ధులు వయోవృద్ధులను వారి కుటుంబాలు పిల్లలు చూసుకోక పోవడం వారిని మానసికంగా నిర్లక్ష్యంచేయడం శారీరకఆర్థికమద్దతుఇవ్వలేకపోవడం లాంటి ఘటనలు చోటుచేసుకోకుండా గతంలోనే చట్టాలు తయారయ్యాయని తెలిపారు. ప్రస్తుతం సీనియర్ సిటిజన్ సంరక్షణ లేదా రక్షణను తెలిపే చట్టాలపై క్షేత్రస్థాయిలో విస్తృతంగా ప్రచారం నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటామని డి ఆర్ ఓ తెలిపారు. చట్టంఅమల్లో భాగంగా జిల్లా స్థాయి కమిటీ పకడ్బందీ చర్యలుతీసుకునివయోవృద్ధులకుతగినన్యాయంచేయడానికి కృషి చేస్తామని డిఆర్ఓ తెలిపారు.

## దివ్యాంగునికి వీల్ చైర్ వితరణ



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ పుట్టపర్తి కి చెందిన కిద్మత్ ఏ కల్క చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దివ్యాంగునికి వీల్ చైర్ ను వితరణ చేశారు. పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ చేతుల మీదుగా బుధవారం డీఎస్పీ కార్యాలయం ముందు అందజేశారు. బీడుపల్లి గ్రామానికి చెందిన వెంకట నారాయణకు ఇటీవల అనారోగ్యంతో కాలు తీసివేయడంతో వీల్ చైర్ కొనలేని స్థితిలో ఉన్న ఆయన సంస్థ సభ్యులను ఆశ్రయించగా సంస్థ అధ్యక్షులు షామీర్ స్పందించి ఈ సహాయాన్ని అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యులను పలుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో జయప్ప మారుతి గాజుల రామాంజనేయులు రాము పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు హామీలు అన్ని మోసపూరితమే...

**– సాకే శైలజనాథ్**

గార్లదిన్నె మేజర్ న్యూస్ : చంద్రబాబు హామీలు అన్ని మోసపరతమే తన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నుండి గతం నుండి నేటి వరకు ఏ ఒక్క హామీని నెరవేర్చలేని అసమర్థుడు అని సింగనమల నియోజకవర్గం ఇంచార్జ్ సాకే శైలజనాథ్ పేర్కొన్నారు. రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమంలో సాకే శైలజనాథ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటి వద్దకు వెళ్లి ప్రజలతో వారి కష్టాలను అడిగి నేరుగా తెలుసుకుని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చిన ప్రతి హామీనే నెరవేర్చిన జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో మరొకసారి అధికార పగ్గాలు చేపట్టగానే సంక్షేమ రాజ్యం వస్తుందని ప్రజలకు తెలియజేస్తూ ముందుకు సాగారు.ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా రైతు విభాగం అధ్యక్షులు వై నారాయణ రెడ్డి మండల కన్వీనర్ ఎక్కులూరి ఎల్లారెడ్డి, భాస్కర్ రెడ్డి, పెద్దన్న, వనమాల నాగరాజ్ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



## ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించండి..

**– జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్**



పుట్టపర్తి. మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో పారిశ్రామిక ఎగుమతులు, ప్రోత్సాహక కమిటీ (డిఐఈపిసి) సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ అధ్యక్షతన జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ మాట్లాడుతూ జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసి విస్తృత పరిచేందుకు అన్ని అనుబంధ శాఖలు సమన్వయంతో పనిచేసి జిల్లా ఆర్థిక ప్రగతికి ఆయువు పట్టు అయిన పారిశ్రామిక రంగాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని సూచించారు. రాష్ట్రంలో పారిశ్రామిక పెట్టుబడుల ప్రోత్సాహకాన్ని పెంపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. అదే దిశగా జిల్లాలో కూడా పారిశ్రామిక రంగాన్ని మరింత పటిష్టం చేయాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన ఇండస్ట్రీయల్ పాలసీకి అనుగుణంగా జిల్లా ఆర్థిక అభివృద్ధికి దోహద పడేలా జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి, ఔత్సహిక పారిశ్రామిక వేత్తలకు ప్రోత్సాహం అందివ్వ నున్నట్లు తెలిపారు. కొత్తగా పారిశ్రామిక రంగంలోకి అడుగిడాలనుకున్న వారికి ఆర్థిక ప్రొత్సాహాన్ని అందించేలా బ్యాంకర్లతో సమన్వ యం చేయడం జరుగుతుందన్నారు. పరిశ్రమల ప్రమోషన్ కు సంబందించి ఇంకా ఏవైనా అప్లికేషన్లు పెండింగ్ లో ఉంటే వెంటనే పూర్తి చేయాలన్నారు. జిల్లా స్థాయి నుండి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో యువ తకు పారిశ్రామిక పెట్టుబడులు, యూనిట్ల స్థాపణపై అవగాహన పెంపొందించాల న్నారు.

సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా క్రొత్తగా పరిశ్రమల స్థాపన కై వచ్చిన అనుమతులను సమీక్షించారు. వివిధ పరిశ్రమలకు సంబంధించి రాయితీలను మం జూరు చేయడం జరిగిందన్నారు.పెట్టుబడి రాయితీ కింద 1 యూనిట్ కు రూ. 120 లక్షలు, వడ్డీ రాయితీ కింద 4 యూనిట్లకు రూ.11.91 లక్షలు , విద్యుత్ రాయితీ కింద 1 యూనిట్ కు రూ. 51,950 మంజూరు చేశారు.జిల్లా లో ప్రపంచ బ్యాంకు వారి ఆర్థిక సహకారంతో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యములో ర్యాంప్ పతకము ద్వారా వివిధ అవగాహన సదస్సులును విజయవంతగా నిర్వయిం చాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ మేరకు పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ వివరాలను సమావేశంలో కలెక్టర్ కు వివరించగా ఆయా అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జిఎం జె.నాగరాజ,జిల్లా ఫ్యాక్టరీల అధికారి రాధాకృష్ణ, ఏపీఐఐసీ జెడ్ ఎం, విద్యుత్ శాఖ ఏ ఈ, ఏపీఎస్ఎఫ్సి బ్రాంచ్ మేనేజర్ అన్సారీ, జిల్లా కల్యుషనివారణ అధికారి, డిక్కీ జోనల్ ప్రతినిధి కోలా వెంకటరమణ పాల్గొన్నారు.

## సమన్వయంతో పనిచేస్తే ఉత్తమ ఫలితాలు

**– ప్రజల సమస్యలను పరిష్కరించడంపై దృష్టిపెట్టాలి –అభివృద్ధే లక్ష్యంగా ముందుకెళ్లాలి**

**– మడకశిర మున్సిపాలిటీ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు**



మడకశిర మేజర్ న్యూస్: ప్రజాప్రతినిధులు, అధికారులు నిత్యం సమన్వయంతో ముందుకెళితే మంచి ఫలితాలు సాధించవచ్చునని ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు తెలిపారు.. స్థానిక పట్టణంలోని మడకశిర నగరపాలక పంచాయతీ కార్యాలయంలో బుధవారం మున్సిపల్ చైర్మన్ నరసింహారాజు అధ్యక్షత నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్లను ఆయన అభినందించారు. అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు కలిసి ఎమ్మెల్యేకు శాలువా కప్పి సత్కరించారు. అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ, మడకశిర మున్సిపాలిటీని అన్ని రంగాల్లో ముందువరుసలో నిలబెట్టాలని అందుకోసం అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకెళ్లాలన్నారు.. ప్రజలు ఎదుర్కొనే సమస్యలను ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజల వద్దకే వెళ్లి తెలుసుకుంటే ప్రజల్లో సంతృప్తి స్థాయి పెరుగుతుందని, ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం కూడా పెరుగుతుందన్నారు.. వార్డు కౌన్సిలర్లు విధిగా ప్రతి శుక్రవారం, శనివారం వారివారి వార్డుల్లో సంబంధిత అధికారులతో కలిసి పర్యటించాలన్నారు. ప్రజల యోగక్షేమాలను ఎప్పటికప్పుడు కౌన్సిలర్లు ప్రజల సమస్యలను తెలుసుకుంటూ అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తే ప్రజలు చాలా సంతోషపడతారన్నారు.. మున్సిపాలిటీకి ఆదాయాన్ని పెంచే దిశగా అధికారులు, ప్రజాప్రతినిధులు ఆలోచించాలని, ఆ దిశగా అడుగులు వేయాలన్నారు. మడకశిర మున్సిపాలిటీ అభివృద్ధే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని, అధికారులు తమ సచివాలయం పరిధిలో ప్రజాప్రతినిధులు పర్యటించే సమయంలో తప్పకుండా అందుబాటులో ఉండాలన్నారు.. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటేనే....ప్రజల్లో ప్రభుత్వంపై విశ్వాసం పెరుగుతుందని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు తెలిపారు.. ఈ. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పగడాల జగన్నాథ్, చైర్మన్ నరసింహారాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రభావతి, వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన..

**– టిడిపి సీనియర్ నాయకుడు రామ్మూర్తి నాయుడు**

రామగిరి మేజర్ న్యూస్: రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ, పరిటాల శ్రీరామ్, పరిటాల సిద్ధార్థ సహకారంతో వారి ఆదేశాల మేరకు రామగిరి మండలంలోని నసనకోట గ్రామంలో మార్క్ హాస్పిటల్ అనంతపురం వారి సమక్షంలో బుధవారం ఉచిత గుండె వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ ఉచిత గుండె వైద్య శిబిరం టిడిపి సీనియర్ నాయకుడు రామ్మూర్తి నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో భాగంగా ముందుగా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పరిటాల రవీంద్ర చిత్రపటానికి పూలమాలవేసి కార్యక్రమాన్ని నిర్వహించారు. గుండె వైద్య శిబిరంలో దాదాపుగా 139 మంది వైద్య పరీక్షలు చేయించుకోవడం జరిగింది అని ముత్యాలంపల్లి డాక్టర్ రామ్మోహన్ చౌదరి తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల అమలతో పాటు మన ఆరోగ్యానికి కూడా ఎంతో ప్రాధాన్యం ఇవ్వాలని మన ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఇలాంటి మహోన్నత కార్యక్రమాలను నిర్వహించేందుకు చేయూతని అందించడం చాలా ఆనందదాయకం అని ప్రజల ఆశీస్సులు పరిటాల కుటుంబానికి ఎప్పుడు ఉండాలని ప్రజలు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల యువ నాయకుడు శ్రీధర్ నాయుడు, గంగంపల్లి గంగాధర్ నాయుడు, పేరూరు అప్పర్ పెన్నార్ నీటి సంఘం అధ్యక్షులు లక్ష్మీనారాయణ రెడ్డి , గ్రామ కమిటీ అధ్యక్షులు లు లింగన్న సుధాకర్ కాంత స్వామి రామలింగ ప్రసాద్ నసనకోట పంచాయతీ యూత్ టీం సభ్యులు పాల్గొన్నారు.





# నగరంలో బుల్లెట్ బైక్‌లపై వెళ్తూ యువత హల్చల్..

- ఆకతాయిల భరతం పడుతున్న పోలీసులు
- జులాయిల బైక్ సైలెన్సర్లు ధ్వంసం
- అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు
- జిల్లా ఎస్పీ జగదీష్

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని టవర్ క్లాక్ వద్ద జిల్లా ఎస్పీ జగదీష్ ఆధ్వర్యంలో బైక్ సైలెన్సర్లను ధ్వంసం చేశారు పోలీసులు. అనంతరం జిల్లా ఎస్పీ మీడియా సమావేశం లో మాట్లాడుతూ.. గత కొన్ని రోజులుగా అనంతపురం నగరంలో సైలెన్సర్లతో శబ్దాలు చేస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారని వచ్చిన సమాచారంతో నగరంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించామని జిల్లా ఎస్పీ తెలియజేశారు అందులో భాగంగా తల్లిదండ్రులు కూడా పిల్లలు ఎక్కువ డబ్బులు ఖర్చు చేసి సైలెన్సర్లు కొనుగోలు చేస్తుండము పై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. గత కొన్ని రోజులుగా అనంతపురం నగరంలో యువత రేసులు నిర్వహిస్తున్నారని ఎవరైనా బైక్ రేసులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. నేషనల్ హైవేలో దాబాల వద్ద ప్రతిరోజు యువత టీ కాఫీలు తాగేందుకు అర్ధరాత్రి వరకు వస్తున్నారని ఇకపై స్పెషల్ డ్రైవ్ లు నిర్వహిస్తామని తెలియజేశారు. మైనర్ బాలులకి బైక్లను ఇవ్వరాదని ప్రమాదం జరిగితే తల్లిదండ్రులు బాధ్యత వహించాలని తెలియజేశారు నగరంలోని యువత బైక్లపై అతివేగంగా వెళుతూ ఉండడం పై తీవ్రస్థాయిలో హెచ్చరించారు ఈ స్పెషల్ డ్రైవ్ లో ప్రతిరోజు కొనసాగుతూనే ఉంటాయని తెలియజేశారు బైక్ సైలెన్సర్లను దగ్గర నుండి ధ్వంసం చేయించారు.

## బాబు షూరిటీ- మోసం గ్యారంటీ కార్యక్రమం



రోళ్ల, మేజర్ న్యూస్: వైయస్సార్సీపి రాష్ట్ర అధికార ప్రతినిధి వజ్ర భాస్కర్ రెడ్డి అదేవిధంగా నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప ఆదేశాల మేరకు బుధవారం రొల్ల మండల కేంద్రం అదే విధంగా హులి కుంట గ్రామాలలో బాబు షూరిటీ కార్యక్రమాన్ని వైఎస్ఆర్సిపి నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నాయకులు మాట్లాడుతూ, సీఎం చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు మోసపూరిత హామీలను ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చాక ప్రజలను మోసం చేశారని నాయకులు మండిపడ్డారు. మోసా పూరిత హామీలపై ప్రజలకు తెలియజేస్తూ, క్యూ ఆర్ కోడ్ ను స్కాన్ చేయించి చంద్రబాబు చేసిన మోసాలను ప్రజలకు వీడియో రూపంలో వివరించాలని నాయకులకు గ్రామ ప్రజలకు వారు సూచించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా మహిళ విభాగ అధ్యక్షురాలు నాగమణి, నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప, రోళ్ళ మండల జడ్పిటిసి అనంతరాజు, ఎంపీపీ విజయ్ రంగేగౌడ్, నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు శేషాద్రి, బూత్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున గౌడ్,ఎంపీటీసీలు, గ్రామ సర్పంచులు, సోషల్ మీడియా కార్యకర్తలు, గ్రామ ప్రజలు, పార్టీ అనుబంధ కమిటీలు,తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌పిసిఐ లింకు అనుసంధానం చేసుకోండి : ఏవో



అమరాపురం మేజర్ న్యూస్: మండలంలోని ఆ రైతు సోదరులకు వచ్చేనెల రెండవ తారీఖున ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభించబోతుందని అందులో భాగంగా అమరాపురం మండలంలో ఇంకా 314 మంది రైతులు ఎన్పీసీఐ లింకు లేకుండా ఉన్నారు. ఎన్పీసీఐ లింక్ చేయించుకోవడానికి బ్యాంక్ నందు వెళ్లి లింకు అనుసంధానం లేదా పోస్ట్ ఆఫీస్ నందు అకౌంట్ ఓపెన్ చేసిన లింక్ అవుతుందని తెలియజేశారు. రైతుల జాబితాలను మీ రైతు సేవా కేంద్రాల దగ్గర అతికించడం జరిగింది. దయచేసి వివరాల కోసం మీ రైతు సేవ కేంద్రాల అధికారులను సంప్రదించి వెంటనే ఎన్పీసీఐ లింక్ అయ్యే విధంగా చూడాలని వ్యవసాయ అధికారి మంజునాథ్ తెలిపారు.

# కాసులు కురిపిస్తున్న కలప దందా

## –ఇంత జరుగుతున్నా అటవీ శాఖ అధికారులకు తెలియదా?



పరిగి మేజర్ న్యూస్:వేప, చింత చెట్లను సైతం అక్రమార్కులు వదలడం లేదు. పంట చేలు, గుట్టల ప్రాంతాలోని చెట్లు, రోడ్డుకు ఇరువైపులా పెరిగిన వృక్షాలు నేలకూలుస్తున్నారు. కలప వ్యాపారులు తక్కువ ధరకు చెట్లను కొనుగోలు చేస్తున్నారు. వాటిని నరికి వాహనాల్లో ఇతర ప్రాంతాలకు తరలిస్తూ క్వింటాళ్ల చొప్పున అమ్ముకుంటున్నారు. చెట్ల నరికివేత పై అధికారుల నియంత్రణ లేకపోవడంతో విచ్చలవిడిగా అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. కలపను అధిక ధరలకు విక్రయిస్తూ అందినకాడికి దండుకుంటున్నారు. అధికారుల అలసత్వం, దళారులకు వరంగా మారింది. పెనుకొండ నియోజకవర్గంలో పరిగి రోద్దం సోమందేపల్లి మండలంలో కలప అక్రమ రవాణా యథేచ్ఛగా కొనసాగుతోంది. టన్నుల కొద్దీ కలప ఇటుక బట్టీలకు తరలుతోంది. అక్రమార్కులు వాల్టా చట్టానికి తూట్లు పొడిచి రోడ్ల వెంబడి, గుట్టలలో ఏపుగా పెరిగిన చెట్లను నరికి వేయించి సొమ్ము చేసుకుంటున్నారు.కలప అక్రమ రవాణాపై అటవీశాఖ అధికారుల కనుసన్నల్లోనే జరుగుతోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులు, కలప వ్యాపారులు చేతులు కలపడంతో వారి సంపాదన మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతోందనే ప్రచారం జరుగుతోంది. ఉన్నతాధికారులకు అనుమానం రాకుండా.. అప్పుడప్పుడూ తూతూ మంత్రంగా దాడులు చేసి, కేసులు నమోదు చేస్తూ.. పెద్ద ఎత్తున కలపను పట్టణ ప్రాంతాలకు తరలిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.లైవ్ లొకేషన్‌తో సహా సమాచారం చేరవేసిన వారితో లాలూచీపడి వదిలేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం అక్రమ కలప వ్యాపారస్తులతో అటవీ శాఖ అధికారులు చేస్తున్న స్నేహం మరో కథనంలో వివరిస్తాం.

# వైసిపి నాయకులు చెబుతున్నవన్నీ పచ్చి అబద్ధాలే..

- ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



శింగనమల గార్లదిన్నె, మేజర్ న్యూస్ :శింగనమల నియోజకవర్గంలో వైసిపి నాయకులు చెబుతున్నవన్ని పచ్చి అబద్ధాలేనని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తెలియజేశారు.బాబు షూరిటీ మోసం గ్యారెంటీ అంటూ వైసిపి అబద్ధాలు ప్రచారం చేస్తోందని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తెలియజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూకూటమి ప్రభుత్వం మా పరిపాలన బాబు షూరిటీ అభివృద్ధి గ్యారెంటీ అని అందుకు మా పరిపాలన తీరే వారెంటీ అంటూ ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు. నేడు మీరు అబద్ధాలు ప్రచారం చేయడానికి వెళుతున్నటువంటి రోడ్లు వేసింది కూటమి ప్రభుత్వమేనని, డ్రైనేజీలు వేసింది మేమే అని మీ అబద్ధాలన్ని ఆ డ్రైనేజీ కలిసిపోతాయని అన్నారు. నేడు చూస్తే పరిపాలనలో గత ప్రభుత్వం ఎన్నో తప్పులు చేసింది.మీ మోసం మీ పరిపాలన ఏ విధంగా ఉందో కొన్ని ఉదాహరణలతో వివరిస్తానని తెలిపారు.దయ్యాలకుంటపల్లి గ్రామపంచాయతీ నందు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కు సంబంధించిన గత ప్రభుత్వంలో 2020 –24 వరకు జరిగిన అవినీతి దాదాపుగా 1,22,975 రూపాయలు చనిపోయిన వారి పేరు మీద డ్రా చేయడం జరిగింది.194 మందికి జాబ్ కార్డులకు కొత్త వారిని జోడించి 23 లక్షల 65 వేల ఇరవై మూడు రూపాయలు వైసీపీ ప్రభుత్వం దయ్యాలకుంటపల్లి ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీ రామచంద్ర రెడ్డి అవినీతికి పాల్పడ్డారని సోషల్ ఆడిట్ ద్వారా తేల్చారు.ఇంకా ఆడిట్ జరగాల్సినవి ఇంకెన్ని ఉన్నాయో, ఒక్క మేజర్ పంచాయతీ అయినటువంటి బుక్కరాయసముద్రంలోనే దాదాపుగా రెండు కోట్ల అవినీతి జరిగిందని తేల్చడం జరిగింది.ఎంపీపీ సంతకాలు ఫోర్జరీ చేసి దొంగ బిల్లులు పెట్టి ఎన్నో మరెన్నో అన్యాయాలు చేశారన్నారు.ఉపాధి హామీ పనులు కూడా జెసిబి లతో చేయించి అలా కూడా ప్రజల సొమ్మును దండుకున్నారని విమర్శించారు.వైసిపి అవినీతికి అంతే లేదని మీ అవినీతి ఎంతలా ఉందంటే సముద్రానికి అంతం లేదు మీ అవినీతికి అదుపు లేదు.ఆ తప్పులను చేసిన వ్యక్తులను చట్ట ప్రకారం శిక్షిస్తూ ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను నెరవేరుస్తూ అటు అభివృద్ధిని ఇటు సంక్షేమాన్ని సమానంగా చూసుకుంటూ ముందుకెళుతున్నటువంటి ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు.మహిళలకు స్వయం ఉపాధి కోసం కుట్టు మిషన్ ట్రైనింగ్ ఇస్తూ మరియు ఉచిత మిషన్ అందించబోతున్నామని తెలిపారు.ఇలా ప్రతి వర్గాన్ని ఆదరిస్తూ ముందుకు వెళ్తున్నామని తెలిపారు.అన్నదాత సుఖీభవ ఆగస్టు నెలలో అందించబోతున్నామని, ఉచిత బస్సు ఆగస్టు 15 నుండి ప్రారంభమవుతుందని,అన్న క్యాంటీన్ల ద్వారా ఎంతో మంది పేదలకు కడుపు నిండుతుందని తెలియజేశారు.డీఎస్సీ ద్వారా దాదాపు 17వేల ఉపాధ్యాయ ఉద్యోగాలు భర్తీ చేస్తున్నామని తెలిపారు.ప్రతి మూడు నెలలకు ఓసారి జాబ్ మేళాలు నియోజకవర్గాల వారీగా నిర్వహించి నిరుద్యోగ యువతకి ఉద్యోగం వచ్చే విధంగా చేస్తూ ఉపాధిని కల్పిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం ప్రతి వర్గాన్ని నిర్లక్ష్యం చేస్తూ జగన్ షూరిటీ అన్యాయం గ్యారెంటీ అనే విధంగా సాగిందని విమర్శించారు.

## వైద్యుల నిర్లక్ష్యం మూగజీవి మృతి



పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : ఎంబీఏ విద్యార్థి చదువుకు స్వస్తి చెప్పి వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమను ఏర్పాటు చేసుకొని కుటుంబాన్ని పోషించుకుంటున్న తరుణంలో తాను పెంచుకున్న ఒంగోలు జాతి ఆవు ప్రసవం కాక పశు వైద్యులు సహకారంలో గ్రామానికి రాక మృతి చెందిన ఘటన బుధవారం పెద్దవడుగూరు మండలంలోని భీమనపల్లి గ్రామంలో చోటుచేసుకుంది వివరాల్లోకి వెళితే గ్రామానికి చెందిన పురుషోత్తం రెడ్డి ఎంబీఏ చదివి ఉద్యోగం చేయడం ఇష్టం లేక వ్యవసాయంపై ఆసక్తిని పెంచుకొని ఒంగోలు జాతి ఆవుల పెంపకం చేపట్టారు నెల క్రితం 1 లక్ష విలువ చేసే ఒంగోలు జాతి ఆవు ఇలానే ప్రసవం సమయంలో పశువైద్య సిబ్బంది తెలియజేసిన సహకారంలో వైద్యులు రాగా మృతి చెందింది 2 రోజులుగా పశువు మెత్తబడింది అని వైద్యురాలు కమలమ్మకు తెలియజేస్తే నేను రాను మీరే రండి లేదంటే నేను రాసిచ్చిన మందులు వాడండి అంటూ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో చేసేదేమీ లేక మందులను పశువులకు వాడిన ఏమి ఫలితం లేకపోయిందని బాధ్యత రైతు పురుషోత్తం నుండి ఆవేదన వ్యక్తం చేశారు ఇలా రెండు ఆవులు మృత్యువాత పడటం వల్ల దాదాపు రెండు లక్షలు మేరకు నష్టం అయినట్లు తెలిపారు. ఇలా గ్రామంలోకి ఏనాడు ఆమె వచ్చి పశువులకు చికిత్సలు చేసిన దాఖలు లేవు మూగజీవులపై ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరించి పశుసంపదను లేకుండా చేస్తున్నారని గ్రామ రైతులు, సంబంధిత శాఖ అధికారులకు ఫిర్యాదు చేయనున్నారు.

## నేషనల్స్‌కి ఎంపికైన అర్చన



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కొక్కంటి క్రాస్ కు చెందిన వాటర్ శివ కుమార్తె అర్చన షాట్ పుట్ లో ప్రతిభ కనపరుస్తూ నేషనల్స్ కి ఎంపికైంది. ప్రస్తుతం వలసపల్లి జవహర్ లాల్ నవోదయ పాఠ శాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదు వుతూ నెల్లూరు జిల్లా లో జరిగిన ఈవెంట్స్ లో విజయం సాధిం చడమే గాక కర్ణాటక రాష్ట్రంలోని గదక్ లో జరిగిన ఈవెంట్స్ లో కూడా విజయం సాధించి, ఉత్తర ప్రదేశ్ ఝాన్సీలో ఆగస్టు 11న జరిగే జాతీయ క్రీడలకు ఎంపిక కావ డం జరిగింది. జాతీ య క్రీడల్లో విజయం సాధించి మన మండ లానికే కాక చదువు తున్న కళాశాలకు మంచి పేరు తీసుకు రావాలని కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు అభి నందనలు తెలియజేశారు.

## హడావిడి వద్దు.. ప్రజల నుంచి సమస్యలు
# తెలుసుకోడమే ముఖ్యం

- వారి సమస్యలు తీర్చిన తర్వాత పూలహారాలు వేయించుకుందాం
- పార్టీ శ్రేణులకు ధర్మవరం ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ సూచన
- బత్తలపల్లిలో మీ సమస్య-మా బాధ్యతను ప్రారంభించిన శ్రీరామ్
- పెద్ద ఎత్తున విజ్ఞప్తులు.. సమస్యలు ఓపిగ్గా విన్న శ్రీరామ్



**బత్తలపల్లి, మేజర్ న్యూస్ :** మనం ప్రజా సమస్యలు తెలుసుకు నేందుకు ప్రజల వద్దకు వెళ్తున్నామని.. అలాంటప్పుడు పూ లహారాలు, శాలువాలు వంటి వాటితో హడావుడి చేయవద్దని పార్టీ శ్రేణులకు ధర్మవరం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ సూచించారు. బత్తలపల్లి మండల కేంద్రంలో ఆయన మీ సమస్య- మాబాధ్యత కార్యక్రమాన్ని ప్రారంభించారు. 1వ సచివాలయం పరిధిలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ లో పాల్గొనేం దుకు వెళ్లగా నాయకులు, స్థానిక ప్రజలు పూలహారాలు వేసేందుకు వచ్చారు. అయితే తాము మీ సమస్యలు తెలుసుకు నేందుకు వచ్చామని.. వాటిని పరిష్కరించిన తర్వాతే వీటిని స్వీకరిస్తామన్నారు. ఆ తర్వాత గ్రీవెన్స్‌లో పాల్గొని ప్రజల సమస్యలను విన్నారు. ఎక్కువగా నూతన పింఛన్లు, రేషన్ కార్డులు, హౌస్ మ్యాపింగ్, విద్యుత్ సమస్యలు, తల్లికి వందన అందలేదని వంటి అంశాల గురించి అర్జీలు వచ్చాయి. ప్రతి అర్జీని నిశితంగా పరిశీలించి..అది ఎవరి దృష్టికి వెళ్లాలన్నది చూసుకోవాలని నాయకులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన వాటి గురించి ప్రజలకు అర్థమయ్యేలా వివరించారు. అవి మంజూరైన వెంటనే మీ ఇంటి వద్దకే మా నాయకులు తెచ్చి ఇస్తారని చెప్పారు. చాలా మంది శ్రీరామ్ సమాధానంతో సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతి సమస్యను నాయకుడే బాధ్యత తీసుకోవాలన్నారు. వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా చొరవ తీసుకోవాలన్నారు. ఏడాది పాలన తర్వాత ప్రజల వద్దకు వచ్చి వారి సమస్యలు తెలుసుకుంటు న్నామని.. వీటిలో కొన్ని ప్రభుత్వం తీసుకోవాల్సిన నిర్ణయాలు ఉన్నాయన్నారు. అలాంటి వాటిని కచ్చితంగా ప్రజల దృష్టికి తీసుకెళ్తామన్నారు. మరికొన్నింటికి స్థానికంగానే పరిష్కారం చూపిస్తామని శ్రీరామ్ స్పష్టం చేశారు.



## నవీన్ కుటుంబానికి
## ప్రభుత్వం అందుకోవాలి

**గుత్తి, మేజర్ న్యూస్ :** తప్పుడు కేసు బనాయించి మానసికంగా వేదింపులతో ఆత్మహత్య చేసుకున్న నవీన్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వడ్డెర్ల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో బుధవారం సూర్యవంశ ఒడియ రాజుల సంఘం వడ్డెర్ల సం కృషిఘం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ శ్రీ సత్య సాయి జిల్లా, తలుపుల మండలం, పులిగొండ్ల పల్లి గ్రామ పరిధిలోని, రాజోనోళ్ల పల్లి, చెందిన వడ్డే నవీను రాజకీయ దురుద్దేశంతో తప్పుడు కేసు బనాయించి, పోలిస్ వారితో కొట్టిచ్చి, అతను మానసికంగా క్రుంగి, ఆత్మహత్యకు దారి తీసిందన్నారు. నవీన్ కుటుంబానికి తగిన న్యాయం చేయాలనీ, లేని పక్షంలో, వడ్డెర సంఘము లన్ని ఏకమై న్యాయం జరిగేంతవరకు పోరాటాలు జరపుతామన్నారు. కార్యక్రమంలో సూర్యవంశం ఒడియ రాజుల సంఘం గౌరవ అధ్యక్షులు టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి బత్తల మారుతి ప్రసాద్, హనుమంతు, మండల అధ్యక్షులు చిరంజీవి, సభ్యులు నాగరాజు, ఈరన్న, రాజు, వెంకట్ రాముడు, ఆంజనేయులు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంకు కృతజ్ఞతలు తెలిపిన సింగిల్ విండ్ సొసైటీ చైర్మన్ తలారి మస్తానప్ప

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** ఇటీవల గుంతకల్లు సింగిల్ విండ్ సొసైటీ చైర్మన్ గా ఎన్నికైన సందర్భంగా గుంతకల్లు పట్టణానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు మరియు 18వ వార్డు ఇంచార్జ్ తలారి సరోజమ్మ బృందం మరియు తలారి కుటుంబ సభ్యులు మరియు టిడిపి యూత్ గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాంని ఆయన తనయుడు యువనేత పామిడి మరియు గుత్తి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ని, గుంతకల్ మండలం ఇంచార్జ్ గుమ్మనూరు నారాయణస్వామిని, గుమ్మనూరు శ్రీనివాసులని ఆలూరు పట్టణం నందు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు. ఈ సందర్బంగా తలారి మస్తానప్ప మాట్లాడుతూ నన్ను నమ్మి నాకు ఈ పదవి ఇచ్చినందుకు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంకి మరియు గుమ్మనూరు కుటుంబ సభ్యులకి ఋణపడి ఉంటానని మీరు నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుని పార్టీ కి మరింత కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తలారి కుటుంబ సభ్యులు, 18వ వార్డ్ ప్రధాన కార్యదర్శి తలారి శివశంకర్, వంశి వార్డు సభ్యులు, పార్టీ పెద్దలు, 18వ వార్డు బూత్ కన్వీనర్లు, తదితరులు పాల్గొన్నారు.



## పేదలకు కంటి వెలుగును
## ప్రసాదించడమే మా ధ్యేయం
### యువర్స్ ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పేదలకు కంటి వెలుగును ప్రసాదించడమే మా ధ్యేయం అని యువర్స్ ఫౌండేషన్ అధ్యక్షులు షీలా నాగేంద్ర, కార్యదర్శి జయరాం, కోశాధికారి వంకదారి మోహన్, సహకార దర్శి గొర్రె రమేష్ బాబు, క్యాంపు చైర్మన్ షేక్ సికిందర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని స్వాతి క్లినిక్ లో ఆగస్టు మూడవ తేదీన నిర్వహించబడే ఉచిత ఐఓఎల్ కంటి వైద్య శిబిరం యొక్క కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ శిబిరం యువర్స్ ఫౌండేషన్, జిల్లా అందత్వ నివారణ సంస్థ శ్రీ సత్య సాయి జిల్లా, నేత్ర జ్యోతి కంటి ఆసుపత్రి బెంగళూరు వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరం పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల (వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా) ఉదయం 9నుండి మధ్యాహ్నం 1వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆపరేషన్కు ఎంపికైన వారికి ఉచితంగా ఆపరేషన్, ఉచితంగా అద్దాలను కూడా పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ శిబిరానికి వచ్చువారు ఆధార్ కార్డు, ఓటర్ ఐడి, రేషన్ కార్డు జిరాక్స్ తో పాటు ఫోన్ నెంబర్ చిరునామా తీసుకొని రావాలని తెలిపారు. కావున ఇటువంటి అవకాశాన్ని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలోని పేద ప్రజలు సద్వినియోగం చేసుకొని కంటి వెలుగును పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విఆర్వో రాధాకృష్ణ, వైకే శ్రీనివాసులు, కోటేశ్వరరావు, చాంద్ భాషా బండి నాగేంద్ర, కెతా లోకేష్, సత్రశాల మల్లికార్జున, నాగార్జున పాల్గొన్నారు.

## వడ్డే నవీన్ కుటుంబానికి
# న్యాయం చేయాలి

48 గంటల్కెనా బాధ్యులపై చర్యలు లేకపోవడం బాధాకరం

పోలీసుల వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేసిన సిమెంట్ పోలన్న



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** పోలీసుల వేధింపులు తట్టుకోలేక వడ్డే నవీన్ ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమని, టీడీపీ కార్యకర్త వడ్డే నవీన్ కుటుంబానికి న్యాయం చేయాలని టీడీపీ నాయకులు సత్యసాయి జిల్లా వడ్డెర సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు వడ్డే సిమెంట్ పోలన్న, వడ్డెర నాయకులు కుంచపు వడ్డే వెంకటేశులు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం నగరంలోని వడ్డెర సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తలుపుల మండలం పులిగుండ్లపల్లి గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త వడ్డే వల్లెపు నవీన్ కుమార్‌ను తప్పుడు దొంగతన ఆరోపణలతో పోలీస్ స్టేషన్‌కు పిలిపించి, శారీరక, మానసిక హింసకు గురిచేసినట్టు ఆరోపించారు. ఈ వేధింపులు తట్టుకోలేక నవీన్ ఆత్మహత్య చేసుకోవడం హృదయవిదారకమన్నారు. ఇప్పటికీ 48 గంటలు గడుస్తున్నా బాధ్యులపై పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం, అక్కడి ప్రజాప్రతినిధులు మౌనం పాటించడం చాలా దురదృష్టకరమన్నారు. వడ్డెర్లను చిన్నచూపు చూడటం, అగ్రవర్ణాల పట్ల ప్రత్యేక ప్రేమ చూపుతూ రెడ్లకు మాత్రమే మద్ధతుగా పోలీసులు వ్యవహరిస్తుండటమే ఈ విషాదానికి కారణమని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ రెడ్ల నాయకుల మాటలకు లొంగి పోలీస్ శాఖ బాధ్యతలతో న్యాయం చేయకపోవడంపై స్పష్టం చేశారు. ఈ ఘటనపై ఇప్పటికీ ఎస్పీ, డీఎస్పీ స్పందించకపోవడమే అనుమానాలకు తావిస్తోందని, వెంటనే ఎస్సైను సస్పెండ్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే ఐజీ, డీజీపీలను కలసి తీవ్ర స్థాయిలో పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ విషయాన్ని సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, హోంమంత్రి వంగలపూడి అనిత దృష్టికి తీసుకెళ్లి బాధ్యులపై చర్యలు తీసుకునేలా చూస్తామని స్పష్టం చేశారు. సమావేశంలో వడ్డే మంజునాథ్, వడ్డే సుధాకర్, వడ్డే రామ్మోహన్, వడ్డే బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం - ప్రిన్సిపల్ ప్రభాకర్ రెడ్డి




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రభుత్వ కే హెచ్ డిగ్రీ కళాశాలలో ప్రపంచ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డా ఎస్ చిట్టెమ్మ ఉమన్ ఎంపోర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా మహిళలు, పురుషులు, పిల్లలతో సహా మిలియన్ల మంది వ్యక్తులు మానవ అక్రమ రవాణాకు బాధితులు అవుతున్నారని, ఇలాంటి వాటికి గురి కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మానవ అక్రమ రవాణా గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పాటు దానికి వ్యతిరేకంగా పోరాడాల్సిన ఆవశ్యకత గురించి ప్రజలను చైతన్య పరచడం ముఖ్య ఉద్దేశం అని విద్యార్థుల ఉద్దేశించి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డా ఎస్.చిట్టెమ్మ, డా బి త్రివేణి, ఎస్.పావని, డా ఎస్ షమీఉల్లా, బి గోపాల్ నాయక్, యం పుష్పావతి, బి ఆనంద్, యం సరస్వతి, జి.మీనా, జి ధనుంజయ, తదితర బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా
## అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని రుషి విద్యాలయ పాఠశాలలో విద్యార్థుల నడుమ అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందని ప్రిన్సిపాల్ కరణ్ స్వరూప సింగ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్నేహబంధం యొక్క గొప్పతనాన్ని, శ్రీకృష్ణుని కుచేలుని కథ ద్వారా వివరించడం జరిగిందని తెలిపారు. స్నేహానికి ధనిక, పేద, కులం, మతం, అన్ని భేదాలు లేదని వారు తెలిపారు. కావున విద్యార్థులందరూ కూడా స్నేహభావంతో మెలిగినప్పుడే చక్కటి జీవితము లభిస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు శ్రీకృష్ణుడు - కుచేలుడు, దుర్యోధన - కర్ణ వేషములు ధరించిన వైనం అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ భాస్కర్, రెడ్డి సిఏఓ రవీంద్ర, వైస్ ప్రిన్సిపల్ కళ్యాణి పాల్గొన్నారు.

# వసతి గృహాలను పరిశీలించిన వైయస్ఆర్ సీపీ స్టూడెంట్స్ యూనియన్ నాయకులు



శింగనమల,మేజర్ న్యూస్ :ప్రభుత్వ వసతి గృహాలు అధ్వాన్న స్థితికి చేరాయని సంక్షేమ వసతి గృహాలను సత్వరమే సంస్కరించాల్సిన అవసరం ఎంతైనా వుందని వైయస్ఆర్ సీపీ స్టూడెంట్స్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. కనీస మౌలిక సదుపాయాల కల్పనతో పాటు విద్యార్థులు ప్రశాంతంగా చదువుకునేందుకు తగిన వాతావరణం ఉండేలా చర్యలు చేపట్టాలని కోరారు.మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సంక్షేమ హాస్టళ్ల బాట కార్యక్రమంలో భాగంగా శింగనమల నియోజవర్గ వైయస్సార్ సిపి స్టూడెంట్ యూనియన్ ఆధ్వర్యంలో శింగనమల మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర,బీసీ బాలుర హాస్టళ్లను విద్యార్థి విభాగ నాయకులు సందర్శించారు.ఈ సందర్భంగా ఎస్సీ బాలుర వసతి గృహంలో నీటి వసతి సరిగ్గా లేదని తెలియజేశారు. బీసీ బాలుర వసతి గృహం,శింగనమల బాలికల వసతి గృహంలను వారు పరిశీలించారు.శింగనమల నియోజవర్గ వైయస్సార్ సిపి స్టూడెంట్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ, విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ సీపీ స్టూడెంట్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి హరినాథ్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మహేష్ నాయక్ , శింగనమల నియోజకవర్గ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి,శింగనమల కార్యదర్శిలు జెల్లీ చంద్రమౌళి యాదవ్, గౌతమ్ సాయి రెడ్డి, ముని వాల్మీకి, సాయినాథ్ రెడ్డి, హరీష్ రెడ్డి, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు షూరిటీ ఇస్తే.. మోసం గ్యారంటీ..

## కూటమి "సుపరిపాలన" అనే మాట ఫోటోలకే అంకితం..

### – మాజీ మంత్రి, నియోజకవర్గ వైఎస్సార్సీపీ సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్

గార్లదిన్నె మేజర్ న్యూస్: చంద్రబాబు నాయుడు షూరిటీ ఇస్తే మోసం గ్యారంటీ అన్నట్టుగా రాష్ట్రంలో కూటమి పాలన సాగుతోందని మాజీ మంత్రి, సింగనమల నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్ అన్నారు. గారదిన్నె మండల కేంద్రంలో నిర్వహించిన 'రీకాలింగ్ చంద్రబాబు మానిఫెస్టో' కార్యక్రమంలో వైఎస్సార్సీపీ శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. ముందుగా దివంగత నేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, వాల్మీకి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఇంటింటి తిరుగుతూ చంద్రబాబు నాయుడు ఇచ్చిన మోసపూరిత "సూపర్ సిక్స్" హామీలపై నేరుగా ప్రజల వద్దకు వెళ్లి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. కూటమి పాలనలో సంక్షేమ పథకాలు అందుతున్నాయా? ఎన్ని హామీలు అమలయ్యాయి? అనే విషయాలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గత జగన్ మోహన్ రెడ్డి పాలనలో అమలైన సంక్షేమ పథకాలతో పోల్చుతూ ప్రస్తుత కూటమి పాలనలో అమలు అవుతున్న పథకాల వివరాలను బార్కోడ్ ద్వారా వారికి వివరించారు.డాక్టర్ సాకే శైలజనాథ్ మాట్లాడుతూ...ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆశాజ్యోతి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు చంద్రబాబు నాయుడు చేస్తున్న మోసాలను ఎండగట్టేందుకు ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరిస్తున్నామని తెలిపారు.ఎన్నికలలో చంద్రబాబు ఇచ్చిన మోసపూరిత హామీలు ప్రజలకు ఎంతవరకు అందుతున్నాయో తెలుసుకోవడానికి గ్రామ గ్రామానికి వెళ్లాలని జగన్ మోహన్ రెడ్డి ఆదేశించారని పేర్కొన్నారు.చంద్రబాబు ఎప్పటిలాగే మాటలతో ప్రజలను మోసం చేస్తున్నారని, ఏ పథకం రాలేదని గ్రామాల్లో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

సూపర్ సిక్స్ పేరిట ఇచ్చిన హామీలు ఏవైనా షరతులు లేకుండా ప్రజలకు అందించాలనీ డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం కేవలం మద్యం విక్రయాలే అమలు చేస్తూ, మిగిలిన హామీలన్నింటినీ విస్మరించిందని, చంద్రబాబు ప్రజలను మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రజల పక్షాన నిలబడేందుకు జగన్ మోహన్ రెడ్డి ప్రయత్నిస్తుంటే, కూటమి ప్రభుత్వం అడ్డుకోవడం విడ్డూరమన్నారు. ఎంత అడ్డుకున్నా, రానున్న ఎన్నికల్లో వైఎస్సార్సీపీ ప్రజలతో కలిసి నిలబడుతుంది. ప్రజల పక్షాన పోరాటం చేస్తాం. జగన్మోహన్ రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం మాజీ మార్కెట్ చైర్మన్ నారాయణరెడ్డి మండల కన్వీనర్ ఎల్లారెడ్డి ఎంపీపీ వెంకట్ నారాయణ అట్టే శ్రీనివాసులు భాస్కర్ రెడ్డి పెద్దన్న , వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అనుబంధ విభాగాల నేతలు తదితరులు పాల్గొన్నారు.



# జగనన్న నాయకత్వానికి అండగా.. గ్లోబల్ ఎన్ఆర్ఐలు

## – ప్రవాసాంధ్రుల మద్దతుతో బలోపేతం అవుతున్న వైఎస్ఆర్సిపి..

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** తాడేపల్లి లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ప్రపంచవ్యాప్తంగా ఉన్న వైఎస్ఆర్సిపి ప్రవాస భారతీయుల నేతలు, ఎన్నారై కో- ఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి సమన్వయంతో బుధవారం కలిశారు. ప్రవాసాంధ్రుల మద్దతు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గ్లోబల్ స్థాయిలో బలాన్ని ఇస్తోందని, పార్టీ పునర్నిర్మాణంలో ప్రవాసాంధ్రుల పాత్ర చాలా కీలకమని జగనన్న పేర్కొన్నారు. ప్రవాస నాయకులు తమ అభిప్రాయాలను జగన్మోహన్ రెడ్డికి వెల్లడించారు. ప్రజాపాలనను మళ్లీ రాష్ట్రానికి తీసుకురావాలన్న సంకల్పంతో ఈ నేతలు తమ అభిప్రాయాలు, ఆలోచనలు వివరించారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డికి, పాల్గొన్న ప్రవాస నాయకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుబ్బారామిరెడ్డి డల్లాస్, యు.ఎస్.ఏ, మధు శ్రీధర్ యునైటెడ్ కింగ్‌డమ్, చాళుక్య రెడ్డి యునైటెడ్ కింగ్‌డమ్, హుస్సేన్ యునైటెడ్ కింగ్‌డమ్, గుణశేఖర్



కెనడా, అభిలాష్ కెనడా, రమేష్ పనాటి న్యూజిలాండ్, ప్రసన్నకుమార్ రెడ్డి ఆస్ట్రేలియా, ఇలియాస్ గల్ఫ్ కన్వీనర్, సయ్యద్ అక్రం దుబాయ్, గుడురు కోటేశ్వర రెడ్డి దుబాయ్, షేక్ అబ్దుల్లా దుబాయ్, అరుణ్ చక్రవర్తి దుబాయ్, చిన్న నాగముని గుండ్లూరు దుబాయ్ , షా హుస్సేన్ కువైట్ పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీకి ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలి..

## – జిల్లా ఇన్చార్జి కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ

అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ : జిల్లా వ్యాప్తంగా అర్హులకు ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్లను పంపిణీ చేసేక్రమంలో క్షేత్రస్థాయిలో అవసరమైన మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి పెన్షన్ల పంపిణీ ప్రక్రియకు సన్నద్ధం కావాలని జిల్లాఇన్చార్జి కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ ఆదేశించారు. బుధవారం తన క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో సంబంధిత అధికారులు చేపట్టవలసిన చర్యలపై పలు సూచనలు ఆదేశాలను జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంఎంతోప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పథకం ద్వారా లబ్ధిదారులకు ఆగస్టు1న ఉదయం 7 గంటలకు పంపండి ప్రక్రియ ప్రారంభించాలని ఆదేశించారు. దీనికై నేటినుంచి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. క్షేత్రస్థాయిలో లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేయాలని అలాగే పెన్షన్లు పంపిణీ కోసం ఈరోజు సాయంత్రం లోగా బ్యాంకు నుంచినగదునుఉపసంహరణలు (విత్ డ్రా) చేసుకోవాలని ఆదేశించారు. ఈ విషయంలో ఎల్ డి ఎం ప్రత్యేక చొరవ తీసుకొని బ్యాంకర్లతో సమన్వయం చేసుకొని ఎలాంటి సమస్యలు లేకుండా పర్యవేక్షణచర్యలుతీసుకోవాల్సిందిగా ఆదేశించారు. మరి ముఖ్యంగా లబ్ధిదారులను ఆత్మీయంగా పలకరించి వారికి పెన్షన్లు అందజేయాలన్నారు. పెన్షన్లపంపిణీకోసం నియోజక వర్గ, మండల స్థాయిలో కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయాలని పెన్షన్ల



పంపిణీకి సంబంధించి ఐ వి ఆర్ ఎస్ కాల్స్ ఫీడ్ బ్యాక్ ప్రతినెల రావడం జరుగుతుందని ఇందులో భాగంగా నెగటివ్ ఫీడ్ బ్యాక్ రాకుండా జాగ్రత్త చర్యలు తీసుకొని పెన్షన్లను పంపిణీచేయాలనిఆదేశించారు. ఏవైనా కారణాల చేత పెన్షన్లు పంపిణీ కానీయెడల అలాంటి అన్ పెయిడెడ్ పెన్షన్లను రెండు రోజుల్లో బ్యాంకుకు తిరిగి కట్టాలన్నారు. కొత్తగా చేరిన డి .డి. ఓ లు ఆయా బ్యాంకు ఖాతాల్లో డి.డి.ఓ యొక్క నమూనా సంతకాలను ఆయా ఎంపీడీవో మరియుమున్సిపల్ కమిషనర్లునవీకరించుకోవాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా మొత్తం 2,8 0,811 అర్హత గలిగిన పెన్షనర్లు కాగా దీనికై సుమారు రూ.124.99 కోట్ల రూపాయలను ప్రభుత్వం ద్వారా పంపిణీ చేయనున్నట్లు ఇంచార్జ్ కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డి ఆర్ డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శైలజ పాల్గొన్నారు.

# మేధావుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుంటాం

## – మేధావుల ఎలైట్ మీట్‌లో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రాష్ట్ర అభివృద్ధి, ప్రాజెక్టులు, రాయలసీమ సమస్యలు, అనంతపురం జిల్లా సమగ్ర అభివృద్ధికి మేధావులు చేసే అభిప్రాయాలను పరిగణలోకి నెరవేర్చే విధంగా పనిచేస్తామని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం అలెగ్జాండర్ హొటల్లో మేధావులతో ఎలైట్ మీట్లో కలిసి పీవీఎన్ మాధవ్ చర్చించారు. చర్చల్లో పోలవరం ప్రాజెక్టు, కర్నూల్ లో హైకోర్టు బెంచ్ , హాస్పిటల్స్ సమస్యలపై మేధావులు బిజెపి రాష్ట్ర అధ్యక్షులకు ప్రశ్నలు వేశారు. వీటిపై సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విక్రమ్, డాక్టర్ కొండయ్య , ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి, బీజేపీ జిల్లా




అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, మేధావులు పాల్గొన్నారు.